స్థాపితము 1926 అక్టోబర్ నెం. ఎ- 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 82 | హైదరాబాద్ 29-3-1963 శుక్రవారము | 4 పేజీలు 7 నయాపైసలు

### ఆంధ్రప్రదేశ్‌లో వయోజన స్త్రీ విద్య

న్యూఢిల్లీ, మార్చి 28: వయోజన స్త్రీ విద్యనిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1961-63 లో రు. 1.79 లక్షలు ఖర్చుపెట్టిందనీ 1962-63 లో రు. 5 వేలు వ్యయపరచనున్నదనీ, కేంద్ర ఆర్థిక సహాయం విడివిడి కాలపరిమితిగా సాధారణ విద్యకు మొత్తంమీద ఇవ్వడము జరుగుచున్నదనీ కేంద్రవిద్యామంత్రి డా॥ కె.యల్. శ్రీమాలి లోకసభలో శ్రీమతి లక్ష్మీబాయి ప్రశ్నకు ఇచ్చిన వివరాలలో తెలియజేశారు.

### కేంద్ర నిర్ణయాలకు మహారాష్ట్ర నిరసన

బొంబాయి, మార్చి 28: కృష్ణా-గోదావరీనదీజలాల విషయమై కేంద్రం తీసుకున్న అడ్‌హాక్ పంపిణీనిర్ణయాన్ని మార్చివేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వం గట్టిప్రయత్నం చేస్తుందని మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కన్నంబార్ నేడు మహారాష్ట్ర శాసన సభలో శపథం చేశారు. కేంద్ర నిర్ణయం రాష్ట్రానికు చాదాపు ఆమోదనీయమేనని కేంద్రమంత్రి ప్రకటించినందుకు ఆయన ఆక్షేపణ తెలిపారు. నిరాశ వ్యక్తపరిచారు. అంతకుపూర్వం ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. చవాన్ కేంద్రమంత్రి ప్రకటనను తీవ్రంగా తాము ఖండించామన్నారు. తోయజా జలవిద్యుత్ప్రణాళిక మహారాష్ట్రకు జీవన్మరణ సమస్యకంటేదవి అన్నారు.

# రాష్ట్రంలో 25లక్షలవిలువగల అవసరమందుల నిలువ

## రక్షణావసరాల దృష్ట్యా ఉపాధి కల్పన సౌకర్యాల పెంపుదల

### పారిశ్రామిక కార్మికులకు సహకార సంఘాలు

న్యూఢిల్లీ, మార్చి 28

యజమానులు, కార్మికుల మధ్య సామరస్య సాధనకు తీర్మానం ఆమోదించబడినప్పటి నుంచీ పారిశ్రామిక వివాదాల మూలముగా నష్టమయ్యే పురుషుల పని రోజులు నెలసరి సగటు సంఖ్య బాగా తగ్గినదనీ, అ సంఖ్య 1962 జనవరి— అక్టోబరు కాలానికి 4,7 లక్షలుకాగా, 1962 డిసెంబరుకు 70,000 డిసెంబరుకు 19,000 గనూ, వున్నదనీ, కార్మికులు కలవు దివాలాలో పైనం పరికి వచ్చి అదనపు వేతనం కోరకుండా పనిచేసిన పందరాబులున్నాయనీ కేంద్ర కార్మిక, ఉపాధి సౌకర్యాల కల్పన మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక శాంతి పరిపుటలో తెలియ చేయబడింది.

జాతీయ రక్షణనిధికి కార్మికులు విరివిగా విరాళాలు కూడా యిచ్చారని కూడా పేర్కొనబడింది.

పారిశ్రామిక సామరస్య సాధన తీర్మానంలో ఉత్పత్తి విషయమై పొందు పరిచిన ఆదేశాన్ని అమలు జరపడానికీ, యజమాని-కార్మికసామరస్యం ద్వారా ఉత్పత్తి పెంపుదలకు కేంద్రంలో ప్రచారాకారచవాసరమం పత్యుడు శ్రీ యం. యస్. ధాకర్ అధ్యక్షతను ఒక అత్యవసర ఉత్పత్తి పెంపుదల సంఘం నెలకొల్పబడింది. రాష్ట్రాల స్థాయిలోనూ, పరిశ్రమేతర పరిశ్రమల విషయకంగానూ అట్టి సంఘాలు నెలకొల్పబడ్డాయి.

అదనపు షిఫ్టులు, అదనపు గంటల పని, ఆదివారాలు, శలవు రోజులలో పని చేయించడం, గైరు హాజరుల సంఖ్య తగ్గింపు, పృథగా పడివున్న ఉత్పత్తి సామర్థ్య వినియోగంఉత్పత్తి వ్యయం తగ్గింపు ఉత్పత్తి శక్తి పెంపుదల మొదలైన విషయాలను ఈ ప్రత్యేక సంఘం చూస్తుంది. యజమానులు, కార్మికులూ యీ సంఘానికి విశేషంగా తోడ్పడుతున్నారు.

#### వాడకం దార్ల సహకార సంఘాలు

పారిశ్రామిక కార్మికులకు సహకార సంఘాల ఏర్పాటుకు ఒకపథకం రూపొందించబడింది. ఈ పారిశ్రామిక సహకార స్టోర్సుకు యజమానులు వాటా మూలధనం రూపంలో రూ 2500, ఋణంరూపంలోరూ10,000, మేనేజిమెంటు నిమిత్తం రూ 1800 మూడేళ్ళకు, ఉచితంగా గాని స్వల్ప అద్దెకుగాని వసతి సమాకూర్చవలసి వున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలక వ్యవస్థలు, కేంద్ర మంత్రిత్వ శాఖలూ యీ పథకాలను నిర్వహిస్తున్నాయి.

దేశంలో పారిశ్రామిక శాంతి పరిరక్షణకు క్రమ శిక్షణాస్ఫూర్తి రక్షణ వంటిది. 1962లో సమ్మెలవల్ల, లాకౌట్లవల్ల నష్టమైన పురుషుల పని రోజులు 49 లక్షలు, అ సంఖ్య 1960 లో 65 లక్షలు, 1961లో 49 లక్షలు 1959లో 55 లక్షలు, 1958లో 78 లక్షలుగా వున్నాయి.

ఉమ్మడి మేనేజిమెంటు సహకార వల్ల పారిశ్రామిక సంబంధాలు పటిష్టమైనాయి, కార్మిక దళం సమఘటిత పరచ బడినది. ఉత్పత్తి శక్తి పెంపొందింది, దుబారా తగ్గింది. ఆదికలాభాలు చేకూరాయి.

బొగ్గు గని కార్మికుల వేతన నిర్ణాయక సంఘంలో సహా మొత్తం సంఖ్య ఆరుకు పెరిగింది. తేయాకు తోటి, రబ్బరు, జవదవార, ఇనుము ఉక్కు, బొగ్గుగనుల కార్మికులకు వేతన సంఘాలు వున్నాయి. జవదవార, బొగ్గు, ఇనుము ఉక్కు, తేయాకు, కాఫీ, రబ్బరు పారిశ్రామిక కార్మికుల వేతన సవరణ సిఫారుసులను ప్రభుత్వము ఆమోదించి వాటిని అమలు జరపవల్సిందిగా యజమానులను కోరింది.

#### ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

కృషీయ ప్రణాళికా కాలంలో 500 మంది అంతకంటె ఎక్కువ భీమా చేసేవారున్న అన్ని కేంద్రాలకూ ఈ పథకం విస్తరింప చేయబడుతుంది. ఆస్పత్రులు, డిస్పెన్సరీల నిర్మాణం పరిశీలనం చేస్తారు. ఇప్పుడు 4 ఆస్పత్రులున్నాయి. కొమ్మిదినిర్మాణంలో వున్నాయి. మరో 44 నిర్మించ బడనున్నాయి. ప్రభుత్వ భీమా పథకం 1962 డిసెంబరు 31 నాటికి 18.75 లక్షల మంది పారిశ్రామిక కార్మికులకు 169 కేంద్రాలలో విస్తరింప చేయబడ్డాయి. ఆస్పత్రులు మొదలైన వాటి నిర్మాణానికి అదనముగా రూ 2.88 కోట్లు మంజూరు చేశారు. 1962 నవంబరు ఆఖరుకు ఈ ఫండులో 389.39 కోట్ల రూపాయలున్నాయి.

జాతీయ భద్రతా పథకాల ఏర్పాటుకూ, గైరుహాజర్ల సంఖ్య తగ్గి పని ప్రావీణ్యం పెంపొందిన సందర్భాలలో బహుమతుల పథకం పరిశీలనకు ఒక ప్రత్యేక సంఘం నెలకొల్పబడింది.

కేంద్ర కార్మిక విద్యా సంస్థ యిప్పటికి 14 ప్రాంతీయ కార్మిక విద్యా కేంద్రాలను నెలకొల్పింది. కృషీయ ప్రణాళిక క్రింద మరో 18 ప్రాంతీయ కేంద్రాలు ఏర్పాటుచేయనున్నారు. కార్మిక విషయాలలో పరిశోధన కొనసాగించడానికి జాతీయ కార్మిక వ్యవహారాల పరిశోధనా సంస్థ నెల్పకొల్పబడింది. దీనికి భోస్డు ధర్మ సంస్థ ధనసహాయం చేస్తున్నది.

విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉద్యోగ సమాచారం అందచేయడానికి వాటిగుర్తు కొత్త కేంద్రాలు, విశ్వవిద్యాలయాలకు ఒక ఉపాధి కల్పన కార్యాలయం, 1962 ఏప్రిల్- డిసెంబరు కాలంలో నెలకొల్పబడ్డాయి. దానితో ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీల సంఖ్య 359కు పెరిగింది. మరో 26 ఉద్యోగ సమాచార కేంద్రాలు నెలకొల్ప బడతాయి.

రక్షణావసరాలకుగాను నిబ్బందిని సమకూర్చడానికి ఉద్యోగ కల్పన సహాయ శాఖ రక్షణ మంత్రిత్వశాఖ నిబ్బంది నియామకశాఖాలయాలలో సన్నిహితంగా పని చేస్తున్నది.

#### జాతీయ కార్మిక దళం

జాతీయ కార్మిక దళంపథకంక్రింద 1000 మంది కార్మికులుగల మూడు దళాలు పని చోట్లకు పంపడం జరిగింది. ఎంప్లాయిమెంటుఎక్స్చేంజీలలో పేర్లు నమోదు చేసుకున్న వారిసంఖ్య 26,85,785 నుంచి 30,88,418కూ, ఉద్యోగాలు వచ్చిన వారి సంఖ్య 320768 నుంచి 361729కు పెరిగాయి.

1962 డిసెంబరు ఆఖరు నాటికి 17994 మంది స్త్రీలు ఉద్యోగాల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. అదే కాలానికి దేశంలోవున్న పారిశ్రామిక కార్మికుల శిక్షణ సంస్థల సంఖ్య 2.0, మొత్తం61.018 మందికి శిక్షణ యిస్తున్నారు. 1963 ఏప్రిల్ 1టి నుంచి ఇంజనీరింగు శిక్షణ నిమిత్తము యిచ్చేగ్రాంటు నెలకు తలకు రూ 9 నుంచి 19 రూపాయలకు పెంచుతారు.

వృత్తి మేస్త్రీలకు తీవ్రతర శిక్షణ కార్యక్రమం ఎంచుకున్న 19 ఇంజనీరింగు వృత్తులలో 1963 ఫిబ్రవరి 1టి నుంచి ప్రవేశ పెట్టబడింది. వివిధ రాష్ట్రాలలోని పారిశ్రామిక శిక్షణ పరిస్థితులలో యీ శిక్షణఎక్కువ చేయబడింది. వీటికితోడు మోటారు డ్రైవర్లు, వైర్లెస్ ఆపరేటర్లు రేడియో మెకానిక్కులకు స్వల్పకాలిక శిక్షణ కోర్సులు ఏర్పాటు చేయబడ్డాయి.

#### వృత్తి విద్యా బోధకులు

రక్షణశాఖ, ముఖ్య పరిశ్రమలకవసరమైన వృత్తి మేస్త్రీలకు శిక్షణ యివ్వడానికి హైదరాబాదులోనూ, లూధియానాలోను 1963 జనవరి నుంచి 1964 మేకు జరుగుగా నెలకొల్పడానికి నిర్ణయించడం, అది పని చేయడం ప్రారంభించడం జరిగింది. కృషీయ ప్రణాళిక ఆఖరుకు 11,000 మందికి శిక్షణ సౌకర్యాలు లభిస్తున్నాయి.

ప్రపంచ కార్మిక సంస్థ 9మంది ప్రవీణులనూ, 292000 డాలర్ల విలువైన పరికరాలనూ, కాన్పూరు ముద్రాసులోని శిక్షణ సంస్థలకు యిచ్చింది. హైదరాబాదు లూధియానాలలోని కేంద్ర అధ్యాపక శిక్షణ సంస్థల స్థాపనకు అట్టి సహాయ పథకాన్ని ఆమోదించింది.

## కోర్టులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 4.7 కోట్ల ఆదాయం

### శాసన సభప్రశ్నోత్తరాల సమయంలో న్యాయశాఖా మంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 28

రాష్ట్రంలోని అన్ని కోర్టుల నుండి 1961 ఏప్రిల్ నుండి 1962 మార్చి ఆఖరువరకు కోర్టుఫీజుల మూలముగా రూ- 7768797 99 లు ప్రభుత్వానికి జమచేసినట్లు రాష్ట్ర శాసనసభలో వ్రాతపూర్వకంగా జవాబిస్తూ న్యాయ శాఖమంత్రి శ్రీ వి- వి- నరసింహారావు వెల్లడించారు.

అదే కాలానికి రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోను రిజిస్ట్రేషన్ల ద్వారానూ స్టాంపు ఫీజుల ద్వారా సుమారు-12328497లు రు- 28510785లు వరుసగా వసూలయినాయనీ ఆయన చెప్పారు. 1961 నవంబర్ ఆఖరు వరకు అడ్వొకేట్ల నమోదు ద్వారా రు- 121880లు లభించాయి.

#### పనికిరాని ట్రాఫికు సిగ్నల్సు

హైదరాబాదులో యేర్పాటు చేయబడిన ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ నిమిత్తం రు- 89185లు ఖర్చయ్యాయనీ కాని అవి డిజైన్ చేయబడిన తీరుమట్టి ట్రాఫిక్ జరుగు బాటులో ఆర్యమ మవుతున్నందున వాటిని తొలగించి వాటి స్థానంలో వాడవలసిన రకానికి చెందిన సిగ్నల్సు మార్చి వాడుకలో పెట్టవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మరోప్రశ్నకు జవాబు ఇచ్చారు.

#### కావలసిన డాక్టర్లు

రాష్ట్రానికి 9 మంది సివిల్ సర్జన్లు (స్పెషలిస్టులు), 220 అసిస్టెంటు సివిల్ సర్జన్లు అవసరమనీ యిప్పుడు రాష్ట్రంలో పనిచేస్తున్నవారు 17గురు మహిళలతో సహా 220 మంది సివిల్ సర్జన్లు, 392 మంది మహిళలతో సహా 1849 అసిస్టెంటు సివిల్ సర్జన్లనీ వైద్యమంత్రి ప్రశ్నోత్తరాల సమయములో తెలియజేశారు.

#### ఉద్యోగులిచ్చిన రక్షణ విరాళాలు

ముఖ్యమంత్రి మరోప్రశ్నకు జవాబిస్తూ 1962 నవంబర్ నుండి 1963 మార్చి 1 వరకు రాష్ట్రంలోని గెజిటెడ్ ఉద్యోగులనుండి రూ-66017లు, ఎస్. జి. ఓ- లనుండి రు 156698లు జాతీయ రక్షణనిధి విరాళాలుగా చేకూరినట్లు వెల్లడించారు.

#### వరంగల్ జిల్లాలో హత్యలు

వరంగల్ జిల్లాలో 1962 జూన్ నుండి డిసెంబరులోగా 30 హత్యలు జరిగినట్లు ముఖ్యమంత్రి మరోప్రశ్నకు వ్రాతపూర్వకముగా జవాబిచ్చారు. 45 మంది వి చాలావడేయగా 14 మందికి శిక్షలు పడ్డాయి.

#### సింగరేణి కాలరీలలో బొగ్గు ఉత్పత్తి అధిక్యస్థాయి

సింగరేణి కాలరీలలో 1962-63 సంవత్సరంలో 82 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్న టార్గెట్ పెట్టుకోబడినదనీదీవిదృష్ట్యా ఈనెలాఖరుకు 82,81,766 టన్నుల బొగ్గు యిక్కడ ఉత్పత్తి కాగలదని ఆశించబడినదని ముఖ్యమంత్రి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒకప్రశ్నకు చెప్పిన జవాబులో పేర్కొన్నారు.

సింగరేణి కాలరీల విస్తరణకార్యక్రమం అమలుకు కేంద్రప్రభుత్వం రూ 4.60 కోట్లు మొత్తం ఋణరూపంలో కాలరీ కంపెనీకి మంజూరు చేసిందనీ ఈ యేర్పాటు సవరించి 1961-62లో రూ 2.50 కోట్లు 1962-63 లో రూ 2 కోట్లు యివ్వబడ్డాయన్నారాయన.

## 81మంది గెజిటెడ్ ఉద్యోగులకు శిక్షలు

### ప్రత్యేకపోలీసుశాఖ వార్షిక నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, మార్చి 28

అవినీతి నేరాలకై 61మంది గెజిటెడు ఉద్యోగులకోసహా 741 మంది ప్రభుత్వోద్యోగులకు 1962లో శిక్షలు. జరిమానాలు విధించబడ్డాయని ప్రత్యేక పోలీసుశాఖ వార్షిక నివేదిక తెలుపుతున్నది. వారలో 189 మంది కోర్టులు 8 సళ్లవరకూ శిక్షలు విధించాయి. మిగిలిన 577 మంది పైన ఆయా ప్రభుత్వశాఖలద్వారా శిక్ష తీసుకోవడం జరిగింది.

ప్రత్యేక పోలీసుశాఖ న్యాయస్థానాలలో దాఖలుచేసి 100 కేసులలో 82 కేసులలో ముద్దాయిలకు శిక్షలు విధించబడ్డాయి. లంచగొండితనం, అవినీతినేరాల విషయంలో ప్రాథమికంగా నమోదైన ఫిర్యాదులసంఖ్య 8,847. క్రిందటిసంవత్సరం ఆరిమ్మృతంగా మిగిలిఉన్నవాటితో కలుపుకుని వున్న ఫిర్యాదులసంఖ్య 1965. అదాయాలతో పొంతనలేకుండా ఆస్తులు సంపాదించినవారి విషయంలో 98 సందర్భాలలో కేసులు పెట్టడం జరిగింది.

ఎగుమతి దిగుమతులకై సెన్సుల విషయంలో దొంగసరకాలు పృష్టించినందుకు 21 కేసులు దాఖలుచేయబడినాయి. 1963లో ఇప్పుడున్న లంచం తీసుకుంటుండగా 59 మంది ప్రభుత్వోద్యోగులను పట్టుకోవడం జరిగింది- వారిలో ముగ్గురు గెజిటెడ్ ఉద్యోగులు-

## శాసన మండలిలో ఆర్థికమంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 28

అవాంతర పరిస్థితుల్లో ఏ సమయంలోనయినా కొరతపడ్డ ఇబ్బంది పడకుండా ఉండేందుకయి రాష్ట్రప్రభుత్వం 25లక్షల విలువగల అతి ప్రధానమయిన జీవనదాతలయిన మందుల్ని కొని నిలవలో ఉంచిందని నేడు రాష్ట్రశాసనమండలిలో సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చకు జవాబిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

శాసన మండలిలో సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చలో టిపర్ల నియోజక వర్గంనుండి ఎన్నికైన సభ్యులే పాల్గొన్నారు.

అతిప్రాయ భేదాలున్నందున రైతులకోసం రేట్లకు సెక్రటేరియట్ లో తీసికరించేప్రతిపాదనను ప్రభుత్వం అమలు పరచదలచడం లేదని శాసనసభ్యులకు అదనపు సౌకర్యాల సుద్దేశిస్తూ జూన్-జులై నెలలో బిల్లు తేబడుతుందని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు, పేద విద్యార్థులకు మేధావులకే వారికి ప్రభుత్వమే దనసహాయంచేసి పెద్దచదువులు చదివించేందుకు పూనుకొనే పథకం మొకటి అమల్లోకి వస్తున్నట్లుకూడా ఆర్థికమంత్రి ప్రకటించారు.

అంతకుముందు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రణాళికామంత్రి డా॥ చెన్నారెడ్డి 1963-64 లో నిర్బంధ ఉచిత ప్రాథమిక పథకం అమలు నకు తలపెట్టిన 149.97 లక్షల వ్యయాన్ని రు- 7811636 కు తగ్గించాల్సి వచ్చిందనీ 5 వేల టీచర్లకొరకు అదనముగా 41 లక్షలివ్వాల్సిందిగా కేంద్రాన్ని కోర్తున్నామనీ కేంద్రం సహాయ పథకపోకే 1 నుండి 5 తరగతులవరకూ షిఫ్టుపద్ధతి అమలుపరచవలసి రావచ్చునని వివరించారు.

రేపు ఉదయం శాసనసభ, రేపు సాయంత్రం శాసనమండలి సమావేశమవుతాయి.

## 18న్నర కోట్ల మేరకు సెంట్రల్ రైల్వే పథకాలు

హైదరాబాదు, మార్చి 28

మూడో ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌నందు 18న్నర కోట్లవ్యయంతో సెంట్రల్ రైల్వే అభివృద్ధి పథకాలు చేపట్టనున్నట్లు సెంట్రలు రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ రతన్ లాల్ నేడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కలసి తెలియజేశారు.

సికింద్రాబాద్-కాజీపేట, బల్లార్షా కాజీపేట విజయవాడ సెక్షనులో 140 మైళ్ళ డబ్లింగ్‌పని చేపట్టబడుతుందనీ డోర్నకల్- ఖమ్మంలమధ్య డబుల్‌లైనుకు 81 వ తేదీన ప్రారంభోత్సవం జరుగగలదనీకూడా ఆయన తెలిపారు.

విద్యుచ్ఛక్తిశాఖ స్టేట్ మంత్రి ఆలగేశన్ తెలిపారు- పి.సి. బారువా తదితరులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ నీరు ఉభయదేశాలకు సంబంధించిన నదులగూర్చి సమాధానాన్ని పాంకేతిక విషయాలను పేకరించి భారతప్రతినిధివర్గం ఒకటి ఈమధ్య నేపాల్‌కు వెళ్ళివచ్చిందని చెప్పారు.

## ఇండియా-చైనా సరిహద్దులో 12 డివిజన్‌ల చైనా సైన్యం?

న్యూఢిల్లీ, మార్చి 28

ఇండియా-చైనా సరిహద్దులో ఇదివరకు ఉన్న ఎనమిది డివిజన్‌ల సైన్యం కాక చైనా కొత్తగా మరోనాలుగు డివిజన్‌ల సైన్యాన్ని కేంద్రీకరించినదనీ తాజాగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

లద్దాక్ నుండి నేపాలవరకు సరిహద్దు పొడువున చైనా తన సైనికదళాల పనిమీదం నైనా పోరాటం ప్రారంభించడానికి సన్నద్ధంగా ఉంచినదట- ఇండియా-చైనా సరిహద్దులో యుద్ధవిరమణ తర్వాత తమ సైన్యాన్ని బలపరచుకున్నారు కొత్తగా పలుకోట్లను వేశారు. సింకియాంగ్ రాష్ట్రం నుండి తూర్పుకొనవగల సరిహద్దువరకు ఈ రోడ్లనిర్మాణం ముమ్మరంగా కొనసాగింది. టిబెట్‌లో రైలు తన విమానబలాన్ని గూడా పెంచుకున్నది.

చైనా తనసైనిక కేంద్రీకరణను సమర్థించుకునేందుకుగాను ఈ మధ్య పిక్కింనైనా సరిహద్దులో భారతసైనికదళాలు సరిహద్దు ఉల్లంఘనలు జరుగుతున్నటుల అసత్యారోపణలను చేసి సరిహద్దు ఉద్రిక్తతను పెంచచూస్తున్నది- లద్దాక్‌లోని స్పాంగుర్ సరస్సు ప్రాంతం మరియు నేపా సరిహద్దులలో భారతసైనిక సంచలనం పెరిగినదని గూడా పెకింగ్ ప్రభుత్వం అరోపిస్తున్నది.

## ఇండో-నేపాల్ టెక్నికల్ బోర్డు

న్యూఢిల్లీ, మార్చి 28

ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల పరిశీలనకై ఇండో నేపాల్ బోర్డు అను పాంకేతిక బోర్డు ఏర్పాటుకు ఉభయదేశాలు అంగీకరించాయని నేడు లోకసభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ స్టేట్ మంత్రి ఆలగేశన్ తెలిపారు- పి.సి. బారువా తదితరులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ నీరు ఉభయదేశాలకు సంబంధించిన నదులగూర్చి సమాధానాన్ని పాంకేతిక విషయాలను పేకరించి భారతప్రతినిధివర్గం ఒకటి ఈమధ్య నేపాల్‌కు వెళ్ళివచ్చిందని చెప్పారు.

## నగరంలో విద్యుచ్ఛక్తి సప్లయి అభివృద్ధి కృషి

### సప్లిమెంటరీ డిమాండ్ల మొత్తంలో కొంత ధనం కేటాయింపు: శాసనసభ ఆమోదం

హైదరాబాదు, మార్చి 28

ఉద్యోగుల రిటైర్మెంటు వయఃపరిమితి ఆదొక నిబంధనగా 55 నుండి 58కి రాష్ట్రప్రభుత్వం పెంచలేదనీ అవసరమైతే ముఖ్యంగా సాంకేతిక నిపుణుల విషయంలో సర్వీసు పొడిగిస్తూ ఉత్తర్వులిస్తూనే ఉన్నదని నేడు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

వర్తమానసంవత్సరపు సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చకు జవాబిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి పై అంశం పురస్కరించారు, కోతకిత్మాన్నాలన్నీ పీగపోయి 18.55 కోట్లమేరకు సప్లిమెంటరీ డిమాండ్లను నేడు రాష్ట్రశాసన సభ ఆమోదించింది.

ఈ సప్లిమెంటరీ డిమాండ్ల మొత్తములో నాగార్జునసాగర్ కే 8.5కోట్లు కేటాయింపు అయింది. మిగిలినమొత్తములో ఇతర అంశాలతోపాటు ఇండియా రిజర్వుపేరుతో రెండు అదనపు స్పెషల్ పోలీసు దళాలు, అవాంతర పరిస్థితిలో రాష్ట్రంలోని ప్రధానస్థానాలను కాపలా కాసేందుకు 700 మంది అదనపు కానిస్టేబిళ్ళ నియామకానికి ఖర్చులు తెల్కకు వచ్చాయి.

హైద్రాబాదులో విద్యుచ్ఛక్తి సప్లయి అభివృద్ధి పరిచేందుకు రెండు టర్బోఆల్టర్ నేటర్ సెటు ఏర్పాటు చేయడానికి అయ్యేఖర్చుకై లాంఛనపూర్వకంగా కేటాయించినగ్రాంటుకూడ ఈఅదనపు డిమాండ్లలో ఉన్నాయి. ఈ టర్బోసెట్లు ఒక్కొక్కటి 10మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తిచేయగలవు. ప్రభుత్వోద్యోగులకు, ప్రజలకుగాను కొనుగోలు సహకారసంఘాల స్థాపన వ్యయంకూడా ఈసప్లిమెంటరీ డిమాండ్లలో చేరిఉంది.

ఈ సప్లిమెంటరీ డిమాండ్ల చర్చ సందర్భంగా అసెంబ్లీలో కమ్యూనిస్టులకూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్యకూ వాగ్వాదం జరిగింది. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. శ్రీకృష్ణ కమ్యూనిస్టు డిటిన్యూల విడుదలను కోరారు. దానిపై శ్రీ కొండయ్య కమ్యూనిస్టుల చిత్తశుద్ధిని శంకిస్తూ అభిప్రాయం వెల్లడించారు. దానిపై శ్రీకృష్ణ శ్రీ కొండయ్యను ఉపరవెల్లిగా చిత్రించుతూ మాట్లాడారు కమ్యూనిస్టులు గట్టిగా మాట్లాడుతున్నప్పుడు కాంగ్రెసువారు కూడా ఆ ధోరణిలోనే జవాబివ్వాల్సిందేనని ఆర్థికమంత్రి అభిప్రాయపడ్డారు.

స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి పార్టీ ద్వేషాలను శాసనసభా చర్చల్లో జొరనీయవలదని సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

## కొత్తగూడెంలో కలరా

కొత్తగూడెం, మార్చి 28

సింగరేణి కాలరీల ఆసుపత్రిలో నిన్న కలరా వ్యాధిపీడిత ఆసుగురిని చేర్చగా ఒకడు మరణించారు. మొన్న కలరా వల్ల ఇద్దరు చనిపోయారు.

## అసెంబ్లీలో కమ్యూనిస్టుల వాకౌట్

### డిటెన్యూలను విడుదల చేయదలచని ప్రభుత్వవైఖరికి నిరసన

హైదరాబాద్, మార్చి 28

భారతరక్షణ నిబంధనల క్రింద కమ్యూనిస్టు డిటెన్యూలను ఇప్పటికీ విడుదలచేయదలచుకోని రాష్ట్రప్రభుత్వ వైఖరిపట్ల తమ ఆవంతప్తిని ప్రకటించేందుకు నేడు రాష్ట్ర శాసన సభ లోని కమ్యూనిస్టులు వాకౌటు జరిపారు. ఆర్థికమంత్రిఇచ్చిన విందుకు కూడా కమ్యూనిస్టు శాసన సభ్యులు హాజరుకాలేదు.

సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చ సందర్భముగా కమ్యూనిస్టు సభ్యులు తమ డిటెన్యూల విడుదలను కోరగా జవాబు ప్రసంగంలో ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆవిషయం ప్రభుత్వ పరిశీలనలోనే ఉన్నదనీ కమ్యూనిస్టుల విడుదలకు సమయంమించా రాలేదనీ చెప్పారు. జవాబు ప్రసంగ సమయములోనే కమ్యూనిస్టులు వాకౌటు జరిపారు.

శ్రీ వి. విశ్వేశ్వర రావు, శ్రీ కె.ఎల్- నరసింహారావులు మధ్యలో కల్పించుకొని కేరళ మున్నగు రాష్ట్రాలలో కమ్యూనిస్టులు విడుదలచేయబడ్డ విషయంఆర్థికమంత్రి దృష్టికితెచ్చారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి జవాబిస్తూ కేరళలో విడుదల చేసినంత మాత్రాన ఆంధ్రప్రదేశ్‌లో కూడా విడుదల చేయాలనే రూలులేదన్నారు. కమ్యూనిస్టులు కేరళను ఉదాహరిస్తే అసలు కమ్యూనిస్టుల్ని విడుదల చేయని రాష్ట్రాలను గురించి తాము పేర్కొనాల్సి వస్తుందన్నారు.

శ్రీ విశ్వేశ్వర రావు శాసనసభలోని తమ సహాయకుడు, ఉపనాయకుడు కూడా నిర్బంధంలో ఉన్నారనీ వారి విడుదలను పసేపదే కోరినా ప్రభుత్వం వినడంలేదనీ కాగా నిరసన సూచకముగా వాకౌటు జరుపుతున్నామనీ ప్రకటించి తమపార్టీ వారితో కలిసి వాకౌటు జరిపారు.

రాష్ట్రంలో ఉన్న ఎన్నికల దృష్ట్యా ముఖ్యంగా కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల అవసరతపై శ్రీ విశ్వేశ్వర రావు తెచ్చిన హాయిదా తీర్మానాన్ని అంతకుముందు స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి తోసివేశారు. (దీన్నే యు. టియూ అనవర్గం ఉపఎన్నికలలో కమ్యూనిస్టులు శ్రీ గుజ్జల మల్లారెడ్డిని అభ్యర్థిగా నిలుపుతున్నారు. ఆయన నిర్బంధంలో ఉన్నారు.)

## స్వల్పకాలిక బి.యిడి కోర్సు తరగతులు

### వచ్చే విద్యాసంవత్సరంనుంచి ఏడాదికి 2సార్లు నిర్వహించబడతాయని అసెంబ్లీలో విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 28

రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల పరిధిలోని కాలేజీలకు చెందిన ఈక్రింది విద్యాసంస్థలలో స్వల్పకాలిక బి-ఇడి-కోర్సులు ప్రారంభించ బడినాయి. అట పేర్లు ఇవి; హైదరాబాద్‌లోని పరిశుద్ధ ట్రయినింగు కాలేజి (ఉస్మానియా), గవర్నమెంట్ ట్రయినింగు కాలేజి రాజమండ్రి (ఆంధ్ర), గవర్నమెంట్ కాలేజి కర్నూలు (శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ).

ఈ కోర్సుకు మామూలుగా ఉండే 9 నెలల కాల పరిమితి 6 నెలలకు తగ్గించబడింది. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి-వి-జి- రాజు నేడు అసెంబ్లీలో ఒకప్రశ్నకు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో పై సమాచారాన్ని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు లభించిన స్కూళ్ళలో శాశ్వత సెకండరీగ్రేడ్ ట్రయిన్డు టీచర్లుగా పనిచేయు పట్టభద్రుల కొరకు ఈకోర్సు నిర్దేశించబడిందని అన్నారాయన. గుర్తించబడిన స్కూళ్ళలో పర్మనెంట్ కాని టీచర్లుగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు, టి.యస్.యల్.సి. విద్యార్హతతో సెకండరీ గ్రేడ్ ట్రయినింగు పూర్తిచేసి యూనివర్సిటీ డిగ్రీపొంది ఉంటే వారు యీ కోర్సులో శిక్షణ పొందుటకు వీలు కల్పించే విషయం పరిశీలించగలదుకుందని విద్యామంత్రి తెలిపారు.

కొత్తవారి కొరకు నిర్దేశించబడిన 9 నెలల పూర్తి బి-ఇడి- కోర్సుకుఉన్న సాత్యకర్తిమే స్వల్పకాలిక కోర్సుకు ఉన్నదని పరిమిత వ్యవధిలో అన్ని ముఖ్యవిషయాలు పూర్తిగా బోధించబడతాయని అన్నారు. మొదటికోర్సులు యిదివరకే ప్రారంభించ బడినాయని వచ్చే విద్యాసంవత్సరంలో ఏడాదికి 2 సార్లు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

## మద్రాస్-వాల్తేరు రైల్వే లైను డబ్లింగ్

### నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి పనిజరుగుచున్నదని వివరణ

విజయవాడ, మార్చి 28

దక్షిణరైల్వే జనరల్ మేనేజర్ హెచ్-డి-సింగు నిన్న ఇక్కడమాట్లాడుతూ మద్రాస్ వాల్తేర్ సెక్షన్‌పై రైల్వేలైను డబ్లింగ్ నిర్ణీత కార్యక్రమాన్ని అనుసరించి పూర్తిచేయబడుచున్నదని తెలిపారు.

విజయవాడ-గూడూరుల మధ్య రైల్వేలైను డబ్లింగ్ వాల్గుసెలలలోగా పూర్తి కాగలదని దక్షిణరైల్వే గత సంవత్సరంకన్నా ఈ ఏడు యెక్కువ వియ్యాన్ని చేరవేసిందని కాకినాడ నుండి ఇసువరాయి రవాణాకు ఎక్కువ వాగెన్లు అలాట్ చేయబడినవని తెలిపారు అవశాపల్లినుండి గుజరాత్‌కు తెల్లాన్ని చేరవేయడానికి ప్రత్యేకంగా ఒక రైలుబండి వేయబడినదని గూడ అవారు మామిడికాయల రవాణాకు గూడా తగినన్ని వాగెన్లు ఇవ్వబడుతాయని శ్రీ సింగ్ సూచించారు-

## కృష్ణా జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ

### నూతన పాలకవర్గం

విజయవాడ, మార్చి 28

ఈ నెల 24న జరిగిన కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ డైరెక్టర్లలోర్డు సమావేశంలో సొసైటీ నూతన పాలక వర్గానికి యీ దిగువవారు యెన్నికయినారు.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు వల్లూరి కేశవరావు, ఘంటాకృష్ణమూర్తి-కోశాధికారి శ్రీ కె.ఆత్మయ్య నాయుడు, సభ్యులు శ్రీయుతులు డి. సత్యనారాయణరావు, యం. జగన్నాథం.

## జాతీయ సమైక్యతా కేంద్రం

### మహబూబునగర్‌లో ఏర్పాటు

మహబూబ్‌నగరం, మార్చి 28

ప్రజలలో జాతీయ-అభివృద్ధి కలిగించు ఉద్దేశ్యముతో మహబూబ్ నగర పట్టణంలో జాతీయ సమైక్యతా కేంద్రము ఒకటి నెలకొల్పబడినది. స్థానిక ముదిపిపాలిటీవారు ఈ కేంద్రానికి అద్దెలేకుండా ఒక భవనం ఇచ్చారు. ఈ కేంద్రానికి వ్యవస్థాపకులుగా జిల్లాలోగల ప్రముఖ రాజకీయ నిష్ణాతుడగు శ్రీ బి. యస్. రావు యం. ఏ. వ్యవహరిస్తూ ఉన్నారు. రాబోవు ఏప్రిల్ మాసములో భారీయెత్తున ఈ కేంద్రానికి ప్రారంభోత్సవము జరుపుటకై శ్రీ బి. యస్. రావు నిర్విరామముగా కృషి చేయుచున్నారు జిల్లా మొత్తములో యీ కేంద్రముద్వారా కార్యక్రమము నిర్వహించుటకై ఒక ప్రణాళిక రూపొందించుచున్నట్లు తెలిసినది. (మా.బి)

## కొర్పోలు స్కూలుభవన ప్రారంభోత్సవం

### మెదక్ జిల్లా కలెక్టర్ చే (మా. బి)

తోగిపేట, మార్చి 28

కొర్పోలు గ్రామములోని పాఠశాల నూతన భవనానికి మెదక్ జిల్లా కలక్టరు శ్రీ సి- యస్. శాస్త్రియిచే ప్రారంభోత్సవము జరిపిరి. శ్రీ శాస్త్రిగారికి తోగిపేట సమితి అధ్యక్షులు ఎస్. లక్ష్మారెడ్డి పంచాయతి కమిటి అధ్యక్షులు శ్రీ వెంకటేశము భారీ ఊరేగింపుతో వెళ్ళి స్వాగతము యిచ్చిరి. శ్రీ చంద్రయ్య ఆర్య పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ కె. లింగారెడ్డి సభలో మాట్లాడారు.

కలక్టరు శ్రీ శాస్త్రి మాట్లాడుతూ యీనాడు మనకు సంభవించిన క్లిష్ట పరిస్థితులలో మనము చేయవలసింది అన్ని రంగాల్లో అధిక ఉత్పత్తి చేసి మన దేశాన్ని రక్షించుకోవాలి అన్నారు. ప్రభుత్వము తగినసౌకర్యములు కలుగజేస్తూ యీంత చేయమన్నదని పరిశ్రమలు శాస్త్రీయ రాలు రాశులని యున్నవని, యివన్నీ వస్తేనే దరిద్రము తొలగిపోవునని ఆయన చెప్పారు. వేరే జిల్లాలో అధికపంటలు పండిస్తున్నారని మీరు గూడ పండించాలి. యీ నాడు అధిక ఉత్పత్తి పండించినవారే నిజమయిన దేశభక్తుడని శ్రీయుతులు అజ్మా రెడ్డి, వాసుదేవ్ రావు (బి. డి. ఓ) వెంకటేశం సభ్యులు సభలో ప్రసంగించారు.

## వైమానికదళ శిక్షణ కళాశాల పరీక్షలు రద్దు

న్యూఢిల్లీ, మార్చి 28

వైమానిక దళ శిక్షణ కళాశాల 87 వ బి. డి. పై లట్సు కోర్సులో చేర్చుకోవానికి యూనియను పబ్లిక్ సర్వీసుకమిషను 1968 మే 9, 4 తేదీలలో నిర్వహించవలసిన పరీక్ష రద్దు అయినది. పై తేదీలలో పరీక్షలు జరుగుతాయని 1968 అక్టోబరులో ప్రకటించారు.

గోళకృత్ సం॥ చైత్ర శు॥ పంచమి
శా 12-37 కృత్తిక సా 4-14
ఉ శే వ 8-44 వరకు
(శాలివాహన శకము: 8-1-1889)
29-3-1968 శుక్రవారము

"ప వ న ం బే క ము
ప్రా ణా ది విభేదము
లైదు విను తదీయం
బులు వాని విధంబు
లరయ నిశ్చల మవు
నది యాసుకృత మంత
రాత్మునిఁ జూపున్".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
29 మార్చి 1968
శుక్రవారము

—(o)—

## కమ్యూనిస్టు చైనా నిజస్వరూపం

### సింహళ ప్రధాన మంత్రిణి

శ్రీమతి సిరిమావో బండారనాయకె యిటీవల కమ్యూనిస్టు చైనా ప్రధాన మంత్రి చౌఎన్‌లైకు ఒక లేఖ వ్రాసినట్లు పత్రికలలో వార్త ప్రకటితమైనది. కమ్యూనిస్టు చైనా నాయకులు ప్రచారము చేయుచున్నట్లు కొలంబో ప్రతిపాదనలకిచ్చిన వివరణలు రెండు విధాలుగా లేవని, కమ్యూనిస్టు చైనాకు, భారతదేశానికి ఒకే విధమైన వివరణలు యిచ్చుట జరిగినదని శ్రీమతి సిరిమావో కమ్యూనిస్టు చైనా ప్రధానికి వ్రాసిన లేఖలో స్పష్టము చేసినట్లు తెలియుచున్నది. సింహళ ప్రధాన మంత్రిణి చేసిన యీ స్పష్టీకరణ కమ్యూనిస్టు చైనా నియంతలు కావించుచున్న దుష్ప్రచారాన్ని బట్టబయలుచేసివేసినది. మొదట కొలంబో రాజ్యాలు తమ ప్రతిపాదనలను అందించినపుడు కేవలము ప్రచారము నిమిత్తము చైనా కమ్యూనిస్టు యుద్ధోన్మాదులు ప్రతిపాదనలకు సూతప్రాయమైన సుముఖతను తెలిపివారు. కాని భారతదేశము కొలంబో ప్రతిపాదనలను వివరణలతోసహా సంపూర్ణముగా అంగీకరించి, యీ ప్రతిపాదనలను చైనా గూడ సంపూర్ణముగా అంగీకరించి అమలుపరచివచో చర్చలకు సిద్ధమేనని తెలుపుటవలన చైనా కమ్యూనిస్టు యుద్ధోన్మాదులు యిరకాటములో పడిపోయినారు. తాము యిరతకు ముందు ప్రకటించిన "సూత్రప్రాయమైన సుముఖతకు" తిలోదకాలిచ్చి అసలు కొలంబో రాజ్యాలు తమ ప్రతిపాదనలకిచ్చిన వివరణలలోనే లోపాలున్నవని అందు చేత యికయీ ప్రతిపాదనలు పనికిరావని చైనా కమ్యూనిస్టు పయోముఖ విషకుంభాలు కొత్త గొంతుకను వినిపించినవి.

నిజానికియిది కొత్తగొంతుక కాదు; ఒకేసారి రెండు గొంతుకలతో రెండు నాలుకలతో, మాట్లాడుచుండుట చైనా కమ్యూనిస్టులకుపరిపాటి. చైనా కమ్యూనిస్టులు కొలంబో ప్రతిపాదనలకు "సూతప్రాయమైన సుముఖతను" తెలిపినపుడు ప్రపంచము వారి మాటలను నమ్మలేదు. చైనా కమ్యూనిస్టులకు శాంతియుత సంప్రదింపులలో విశ్వాసములేదు; ఇది జగద్విదితమైనవి సయము. ప్రపంచములో యుద్ధజ్వాలలను రగుల్చవలెనన్నది చైనా కమ్యూనిస్టుల పరమాశయము. ప్రత్యేకించి భారతదేశాన్ని కబళించడానికి చైనా కమ్యూనిస్టులు నరకలోకపు జాగిలాలవలె పొంచి ఉన్నారు. టిబెట్‌లో, చుంబీలోయ ప్రాంతములో చైనా కమ్యూనిస్టు యుద్ధోన్మాదులు తీవ్రమైన యుద్ధ ప్రయత్నాలు జరుపుచున్నట్లు, భారీ సేనలను లక్షల సంఖ్యలు మోహరించుతున్నట్లు వార్తలు అందుచున్నవి. ఏ క్షణములోనైనను తిరిగి చైనా కమ్యూనిస్టు రక్కసి మూకలు మన భూభాగముమీద విరుచుక పడవచ్చును; యిటీవల ప్రతి ప్రసంగములోను భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ కమ్యూనిస్టు చైనా ప్రమాదము తప్పిపోలేదని, యిది శాశ్వతమైన ప్రమాదమని హెచ్చరించుచున్నారు.

కమ్యూనిస్టు చైనా ఒక వైపున యుద్ధ ప్రయత్నాలు చేయుచున్నది; మరొకవైపున మన దేశానికి వ్యతిరేకముగా ఫాసిస్టు దుష్ప్రచారాన్ని కొనసాగించుచున్నది; తన యుద్ధతంత్రములోని భాగముగా మన పొరుగు దేశాలలోను, యితర ఆసియా, ఆఫ్రికా దేశాలలోను తంత్రాలను పన్నుచున్నది, భారతదేశమును భయపెట్టి బెదరించవలెనను ఉద్దేశ్యముతో యిటీవల అణ్వస్త్ర పరీక్షను జరిపినట్లు కమ్యూనిస్టు చైనా బూకరించినది. ఈ అణ్వస్త్ర పరీక్ష వాస్తవికమైనది కాదని, కేవలము కమ్యూనిస్టు "కార్మిక" నియంతల బుర్రలలో జనించిన కల్పన మాత్రమేనని అభిజ్ఞులు అంటున్నారు. ఏమయినప్పటికిని అణుశక్తి విషయములో భారతదేశానిదే పైచేయి అని మన ప్రధాన మంత్రి ఉద్ఘాటించినారు. అయితే ఒక విషయము మాత్రము స్పష్టము; మన దేశము అణుశక్తిని మానవ అభ్యుదయానికి వినియోగించడానికి కంకణము కట్టుకొన్నది; మానవ మారణహోమానికి అణుశక్తిని ఉపయోగించవలెనని కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదులు ఉద్దేశించుచున్నారు.

## 3,84,500 టన్నుల బియ్యం

### 1962లో భారత దేశానికి దిగుమతి

న్యూఢిల్లీ, మార్చి 28

1962లో భారతదేశానికి 3,84,500 టన్నుల బియ్యము దిగుమతి అయినవి. 1960లో దిగుమతులకంటే ఇదికొంచెం ఎక్కువ.

1962-63లో ప్రపంచములో వరి రాలుబడిచాలఎక్కువగ ఉండేసూచనలున్నవని లండన్‌లోని కామన్ వెల్త్ ఆర్థిక సంఘం ఫిబ్రవరి నివేదికతెలియచేస్తున్నది-ఇండియా, పాకిస్తాన్ లపంట గురించిన తుదినివేదిక పైఇదిచాలవరకు ఆధారపడి ఉంటుంది. భారతదేశంలో ఉత్తరాదిన వరిపంట దెబ్బతిన్నది. దక్షిణాదిన చాలా ఎక్కువ రాలుబడి అభించినది.

వరదల కారణముగా పాకిస్తాన్‌లో వరిపంట బాగా దెబ్బతిన్నది.

1962లో శ్రీలంకకు బియ్యం దిగుమతులు తగ్గినవి; పాకిస్తాన్‌కు పూర్తిగా నిలిచిపోయినవి.

## ఎక్కువకాలము మన్నే తివాచీలు

న్యూఢిల్లీ, మార్చి 28

మామూలుకంటే ఎక్కువ కాలము తివాచీలు చెడిపోకుండా ఉండేట్టుచేసే పద్ధతిని కిడ్డర్ మిడ్‌వెస్టర్ సంస్థ కనిపెట్టినది. తివాచీ అడుగునుంచి ఫోమ్‌రబ్బరును యంత్రము ద్వారా తివాచీ అంతటికీ పరుస్తారు. అంటే పోగులలో ప్రతిఒక్కటి నిటారుగానిలబడుతుంది. పోగులు తీడి మానికలువడే అవకాశం ఉండదు.



రాజర్షి రాజేశ్ బాబు అస్థికల్ని మార్చి 24న మూసీనదిలో నిమజ్జీకరించినప్పటి దృశ్యాలు.

## చైనా గెరిల్లా దాడులను ఆరంభించవచ్చు

### చైనా యుద్ధ వ్యూహాలను గురించి రంగూన్ దిన పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 28

ప్రయత్నించుము, చొరవుచేసుకోవటము అన్న లక్షణాలు చైనీయానికి అతి ముఖ్యమైనవి, ప్రాణం వంటివని. సైన్యంలో ఈ లక్షణాలు కుంటుపడడం ఓటమికి సమానమని మావో నమ్ముతాడు. యుద్ధమన్నది ఉన్నతమైన వర్గపోరాటం అని మావో ఒక మారు చెప్పారు- దీన్ని మరికొంత కాలానికి మార్చవచ్చు. లేదా మరో రూపంలో నిర్వహించవచ్చు. అయితే దీన్ని మానవరాదు అని ఆయన అన్నాడు అని బర్మాలోని "నేషన్" అన్న దినపత్రిక ఇండియా - చైనా వివాదము విషయములో చైనా యుద్ధ వ్యూహాలను విమర్శిస్తూ ఒక సంపాదకీయము వ్రాసింది.

"హిమాలయాలలో జాగరూకత" అన్న శీర్షిక క్రింద వ్రాస్తూ ఈ పత్రిక హిమాలయాలలో చైనా వారు గెరిల్లా చర్యలు నిర్వహించడానికి "తప్పక అవకాశాలు వున్నాయి" అని వ్రాసింది.

ఆ సంపాదకీయములో ఆ పత్రిక యిలా వ్రాసింది: ఏప్రిల్‌లో హిమాలయాలలో మంచు కరుగుతుందని తలంచవచ్చు. కొండ కనుమలలో మంచు కరిగితే చైనావారు భారత దేశము మీద తిరిగి దండయాత్ర ప్రారంభించటానికి అవకాశముంది- క్రిందటి అక్టోబరులో పెకింగ్ ఆకస్మాత్తుగా దండయాత్ర జరిపిన తర్వాత దక్షిణవానవున్న తన పొరుగు దేశంపై దాని ఖాతాలేమిటో విస్పష్టమయ్యాయి. అయితే చైనా వీటిని ఎలా అమలు పరుస్తుంది అని భారతదేశములోను, యితరత్రాను జాత్యతగలవారు ప్రశ్నిస్తున్నారు. చైనాకు స్నేహదేశాల నుంచి పెద్దగా సహాయం లభించింది ఆ దేశము ఆర్థికాభివృద్ధిని సైన్యము పెంపుదలనూ రెంటినీ నిర్వహించటము కష్టమని కమ్యూనిస్టు కానట్టి యితర దేశాలలోని నిపుణులు భావిస్తున్నారు.

"1962లో దండయాత్ర లేకపోటానికి కారణము మావో పేటుంగ్ రచించిన సైనిక పుస్తకాలలో లభిస్తుంది. మావో సిద్ధాంతములోని ప్రధానాంశాలు రెండు యుద్ధ వ్యూహాన్ని త్వరగా అమలుపరచటము, ఆక్రమణ ప్రాంతాలను మెల్లగా దిట్టపరచుట పటము- 1962 లో భారత సైనిక కేంద్రాలపై జరుపబడిన దండయాత్ర యుద్ధవ్యూహాన్ని త్వరగా అమలు జరపటానికి ఉదాహరణ- "అన్నిటికీ తెగించి, వెనక్కు పోకుండా, పురోగమించటాన్ని" మావో ఒప్పుకోడు- మెక్ మోహన్ రేఖ వెనక్కు సైన్యాలను ఉపసంహరించుకోటానికి శాంతాన్ని యిది తెలుపుతుంది. ఆక్రమణ ప్రాంతాలను మెల్లగా సుదృఢపరిచేటం చేసుకోవచ్చని ఆయన చెపుతాడు. అయితే పురోగమనాన్ని వదులుకోమని ఆయన శాసనము కాదు. "పురోగమనము లేకుండా తిరోగమనాన్ని" మావో నిరసిస్తాడు. ఈ విషయము భవిష్యత్తుచూడవలసిన విషయము.

మంచుకరగటముతో మావో చెప్పినట్టి "నెమ్మదిగా సుసంఘటితము చేసుకోవటము" ఆరంభము కావచ్చు- అయితే వెంటనే యుద్ధముఆరంభమౌతుందనిగాదు- ఈ దశకు రెండవ వారిపై ఒత్తిడితీసుకు రావటముముఖ్యమని, యుద్ధ వ్యూహములో ఇది ప్రధానమని మావో భావిస్తాడు. చైనా-ఇండియా పరివాద్దు కొండలతో నిండివుండటముతో సైనిక కేంద్రాలపైన, గ్రామాలపైన అకస్మాత్తుగా దండయాత్ర జరపటానికి, పొదల చాటునవుండి యుద్ధము నిర్వహించటానికి అది బాగా తగివుంది. ఇక్కడ తప్పించుకు పారిపోవటము సులభం- పెకింగ్‌లోని పాతగెరిల్లాకమాండర్లకు అళలు రేకెత్తిస్తున్నవిషయంకూడా గూడా వుంది. 1934-35 లో జరిగిన "దీర్ఘయాత్ర"ను గురించి అప్పుడు పరిస్థితులు తమకు అనుకూలముగా మారటాన్ని గురించి వారిలో కొందరికి యింకా గుర్తుంది. ఇతి భయంకరులని పేరుపొందిన అదివాసుల పనాయము అప్పుడు వారు పొందగలిగారు.

అయితే హిమాలయాల మధ్యభాగములోను, తూర్పు భాగములోను బలవంతులైన వందలాదిమంది అదివాసులు (అదివాసులు) వుండటంతో చైనావారి అవస్థ గడ యిక్కడ కొనసాగదని భారత దేశములోను, ఇండియా స్నేహదేశాలలోను భావిస్తున్నారు. కానీ ఈ ప్రాంతాలలో చైనా సైనికులు అదివాసులుగా చలామణి అవటానికి ప్రయత్నించారని పత్రికలలో వివరావడము అంత సుకరమైన విషయముకాదు- పైగా వసంతకాలం అనంతరము తాము తిరిగి వస్తామని నేపాల్ ప్రాంతములోని అదివాసులకు చైనావారు చెప్పారు.

కాబట్టి, పెద్దపెట్టున యుద్ధం ఆరంభము కావటముకన్న - అట్టి యుద్ధానికి తట్టుకునే శక్తిగానీ, అయిష్టముగాని చైనాకు లేదు. హిమాలయాలలో గెరిల్లా చర్యలు ఆరంభం కావటానికి తప్పక అవకాశముంది. ఇట్టి చర్యలు పెకింగ్‌కు యిష్టం గూడాదు. వీటి మూలకముగా సైనికశక్తి కుంటుపడటమే గాక, భయాందోళనలు గూడా పెరిపొందటానికి వీలుంది. హిమాలయాలలోని అదివాసులు మంగోలియా వంశానికి చెందినవారనీ, ఆ విధముగా వారు తమ వారేనని చైనా కమ్యూనిస్టులు అనవచ్చు. ఏది ఏమైనప్పటికీ కమ్యూనిస్టులు చేతికిచ్చిన ఉరవడిని వదలరన్నది నిస్సందేహము.

## స్వర్ణకారులకు బంగారం

### ప్రభుత్వం అంతర్జాతీయ ధరకు సరఫరా చేయగలదని శ్రీ దేశాయి

న్యూఢిల్లీ, మార్చి 28

నగలు ఎగుమతి చేయడానికై స్వర్ణకారులకు అంతర్జాతీయ ధరకు బంగారం సరఫరా చేయబడుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయి నిన్న తెలిపారు.

ప్లేట్ బేకింగ్ కార్పొరేషన్ ఈ బంగారాన్ని స్వర్ణకారులకు సరఫరా చేసి వారినుండి ఎగుమతిచేయడానికై నగల సేకరిస్తుంది. ఈ నిమిత్తమై పార్లమెంటులో త్వరలో ఒక ప్రతిపాదన తేబడగలదు అని శ్రీ దేశాయి అన్నారు.

ఇక్కడ ఒక వెండి బంగారు వ్యాపారి పర్చాటు చేసిన 14 వన్నె బంగారు నగల ప్రదర్శనను తిలకించినప్పుడు శ్రీ దేశాయి పై విషయాన్ని తెలిపారు.

## సాహిత్య అకాడమీ బహుమతులు

### మార్చి 31న బహుమతి ప్రదానం

న్యూఢిల్లీ, మార్చి 28

సాహిత్య అకాడమీ బహుమతుల పథకం క్రింద 1962 సంవత్సరానికి బహుమతి ప్రదానానికి ఎంచుకోబడిన 8 మంది ప్రముఖ రచయితలకు అకాడమీ అధ్యక్షుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ 1968 మార్చి 31 వ తేదీన విజ్ఞాన భవనంలో జరిగే ప్రత్యేక సమ్మాన సభలో బహుమతులను వంచిపెడతారు. తెలుగులో శ్రీ విశ్వనాథ సత్యనారాయణరచించిన "శ్వనాథ మధ్యాక్కరలు" అన్న శతకానికి బహుమతి లభించిన సంగతి పాఠకులకు విదితమే. బహుమతి ప్రదానం తర్వాత రచయితల గోష్ఠిని శ్రీ నెహ్రూ ఏర్పాటుచేస్తారు.

## ఢిల్లీ హత్యాకాండలో ముగ్గురి అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 28

డెయిలీ మెయిల్ ఢిల్లీ విశేషిత లారెన్స్‌పై అట్కిన్‌సన్ హత్యా సందర్భముగా పోలీసులు ఇందర్ (20), మోహన్ (26), బాలా (25) అను ముగ్గురిని అరెస్టు చేశారు. వారాయన్ కార్యవద్ద అట్కిన్‌సన్‌కు చెందిన విలువయిన వజ్రంకూడా లభించింది.

## పాక్-చైనా సరిహద్దు ఒప్పందం

### భారత ఉపఖండ రక్షణ వ్యవస్థను బలహీనపరుస్తున్నదని శ్రీ ఝూ ప్రకటన

టోరెంటో, మార్చి 28

చైనాతో సరిహద్దు ఒప్పందాన్ని చేసుకోవడంవల్ల పాకిస్తాన్ భారత ఉపఖండపు హిమాలయప్రాంత రక్షణను బలహీనపరచిందని చెనడాలోని భారత హైకమిషనర్ సి-ఎన్- ఝూ ఒక వార్తా పత్రికకు ఇచ్చిన యింటర్వ్యూలో తెలిపారు.

కాశ్మీర్‌లోని హిమాలయ ప్రాంతములో 2600చదరపుమైళ్ళ మేరకును పాకిస్తాన్ చైనాకు ధారాదత్తము చేసిందని శ్రీ ఝూ ఈ ఇంటర్వ్యూలో సూచించారు- భారతదేశం మరియు ఆసియాలోని ఇతర కమ్యూనిస్టేతర దేశాలు స్వీయరక్షణకు చైనాతో ఎదురొడ్డి నిలువడానికి వత్తిడి రాజ్యాంగ సహాయముపై ఆధారపడక తప్పదన్నారు.

## పిప్పలవాడ నీటిసరఫరా పథకం

### జూన్ మాసాంతానికి పూర్తిగాగలదట

ఆదిలాబాద్, మార్చి 28

ఆదిలాబాద్ జిల్లాలోని పిప్పలవాడ పంచాయతి నీటిసరఫరా పథకం 15 వేల ఖర్చుతో చేపట్టబడింది- ఈ పథకము ఈ సంవత్సరము జూన్ మాసాంతానికి పూర్తిగాగలదని కాసవసభ్యుడు శ్రీ నిత్తలరావు తెలుపుతున్నారు.

# రాష్ట్రంలో పెర్టిలైజర్ల ఉత్పత్తికి 7 లైసెన్సులు మంజూరు

### అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 28

రాష్ట్రములో యేడాదికి మొత్తం 10,49600 టన్నుల ఫెర్టిలైజర్లు ఉత్పత్తి కావడానికి వీలుగా ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలు వెలకొల్పుటకై ఇంతవరకు 7 లైసెన్సులు ఇవ్వబడ్డాయని నేడు రాష్ట్ర అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి జవాబు చెప్పారు.

ఈ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలలో తయారయ్యే వస్తువులలో సల్ఫ్యూరిక్ ఆసిడ్, సూపర్ ఫాస్ఫేట్, యూరియా మిశ్రమ ఫెర్టిలైజర్లు చేరి ఉండగలవన్నారాయన. 4 ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి ప్రారంభమైనదనీ మిగిలిన చోటలోగూడా యీ వర్తమాన ప్రణాళిక కాలములోనే వస్తు ఉత్పత్తి ప్రారంభం కాగలదని ఆశించబడుచున్నదని ముఖ్యమంత్రిచెప్పారు.

సత్రజనిక ఖావ్వరపు యెరువుల విషయములో రాష్ట్రమును స్వయం సమృద్ధమను దేశం దుకు ప్రణాళిక కార్యక్రమ మేమైనా ఉన్నదా అని సభలో సభ్యుడడుగగా యీ సందర్భములో నిర్దిష్ట ప్రణాళిక అంటూలేదని అఖిల భారత ప్రాతిపదికపై కొంత కృషి జరిగిందనీ రాష్ట్రాల ప్రాతిపదికపై వ్యక్తిగతమైన కృషి జరుగలేదని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

విశాఖపట్నం, కొత్తగూడెము ప్రాంతాలలో నెలకొల్పతలచిన ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీల నిర్మాణ వ్యవహారాలే స్థితిలో ఉన్నవన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి చెప్పిన జవాబులో విశాఖపట్నంలోని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించినంతవరకు దానికి ఇవ్వబడ్డ లైసెన్సును కేంద్ర పరిశ్రమల శాఖానికి పంపటము జరిగిందనీ యీ సందర్భములో పవుగ్ర ప్రాజెక్టు ప్రతిపాదనకు చెందిన నివేదిక తయారైనదని చెప్పారు. ఈ ఫ్యాక్టరీ (నిర్మాణానికి) కావలసిన స్థలాన్ని కొనుక్కు తీసుకొనే విషయమై విశాఖపట్నం రేవు అధికారులతో సంప్రదింపులు జరిగాయన్నారు.

నిదేశీ వాణిజ్య సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయని ఆర్థిక అవరోధాలు తీరనిమీదట ఫ్యాక్టరీకి కావలసిన నీరు విద్యుచ్ఛక్తి వసతులు కల్పించే విషయములో తగు తర్వాతలు తీసుకోబడుతున్నారన్నారాయన.

కొత్తగూడెంలో యేర్పాటయ్యే ఎరువుల ఫ్యాక్టరీ గురించి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించి ఈ ఫ్యాక్టరీ కొరకు స్థలము సేకరించబడిందన్నారు. విదేశీ సహకారము పొందుటకు కేంద్ర ప్రభుత్వ అనుమతి ఫ్యాక్టరీని నెలకొల్పే కంపెనికి అందించిందన్నారు.

ఈ ప్రాజెక్టుకు నీరు విద్యుచ్ఛక్తివసతులు కల్పించుటకై రాష్ట్రప్రభుత్వం కిన్నెరసాని నదిపై ఒక ఆనకట్టు, ఒక థర్మల్ పవర్ స్టేషన్‌ను నిర్మిస్తుందని విదేశ సంబంధించిన నిర్మాణపు పనులు ప్రాథమికదశలో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్రి భారీ పరిశ్రమలశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు జవాబుచెబుతూ 1951వసంవత్సరపు పరిశ్రమల (డెవలప్‌మెంట్ రెగ్యులేషన్) చట్టంక్రింద 1961-62లో 884 అప్లికేషన్‌లు స్వీకరించబడ్డాయని ఇదే కాలంలో కేంద్ర ప్రభుత్వం 97 లైసెన్సులను మంజూరుచేసిందన్నారు. రాష్ట్రి ప్రభుత్వానికి సంబంధించినంతవరకు 2వ ప్రణాళికా కాలంలో ఆమోదపూర్తిస్థితిలోవున్న భారీ పరిశ్రమలను 2వ ప్రణాళికలో చేర్చటం జరుగలేదని ఆయన చెప్పారు.

## వివిధ పరిశ్రమలలో కార్మికుల వేతనాలు

### గత ఐదారేండ్లలోగా పెరిగాయని నందా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28

గడచిన ఐదారు సంవత్సరాలలో మన దేశములో కార్మికుల వేతనాలు పెరిగాయని అతి ఇరుకా కొన్ని పరిశ్రమలలో కార్మికుల వేతనాలుపెరిగే అవకాశాలున్నాయని కార్మికఉద్యోగ కల్పనశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలిపారు.

తమశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీనందా పరిశ్రమ ఖర్చుల వ్యవస్థలో వేతనాల పద్దు ఎప్పుడూ కీలకమైనది కాదన్నారు.

## కొన్ని నదులకై బోర్డుల స్థాపన

### లోకసభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల స్టేట్ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28

మాహి, మహానది, నర్మదా, తపతి, సుబ్లేజ్, బియాస్, రావి, చెనాబ్ నదీలోయ ప్రాంతాలకు రెండిక రాష్ట్రాలు ఈ నదులకై నదీ బోర్డుల ఏర్పాటుకు అమోదాన్ని తెలిపాయని నేడు లోకసభలో తెలుపబడినది.

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల స్టేట్ మంత్రి ఒ.వి. అలగేశన్ సి.ఆర్. చక్రవర్తి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని నెలలలోగా ఈ బోర్డుల నిర్మాణము జరుగుతుందని అందుకుగాను తగుచర్యలు తీసుకోబడుతున్నాయని అన్నారు.

ఈ బోర్డుల స్థాపనలో ఉత్పన్న మయ్యే అంశాల పరిశీలనకు ఒక అధికారి నియోగించబడినారని గూడా అలగేశన్ తెలిపారు.

సరఫీ వేసిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ నదీ బోర్డులు అంతర్రాష్ట్రీయ నదీ వివాదాలపై తీర్పు ఇవ్వబోవని ఈనదీలోయల పథకాల సక్రమంగా అమలు జరిపించే బాధ్యత వీనిపై ఉంటుందని అలగేశన్ వివరించారు.

## త్వరలో జర్నలిస్టులకు రెండవవేజ్ బోర్డు

న్యూఢిల్లీ, మార్చి 28

వర్కింగ్ జర్నలిస్టులకు త్వరలో రెండవ వేజ్ బోర్డు ఏర్పాటు కాగలదని కార్మిక మంత్రి గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో తెలిపారు.

తమ మంత్రిత్వశాఖ బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ తాము ఈమధ్య వర్కింగ్ జర్నలిస్టు ప్రతినిధులతో మాట్లాడినప్పుడు రెండవ వేజ్ బోర్డు ఏర్పాటు అవశ్యకతను తెలుపుతూ ఒక మెమొరాండాన్ని అందజేయవలసిందిగా కోరినామని ఆ మెమొరాండం అందగానే ప్రభుత్వం రెండవ వేజ్ బోర్డు నిర్ణయానికి తగు చర్యలు తీసుకుంటుందని వేజ్ బోర్డులో పని చేయడానికి అనువగు వ్యక్తుల వెదకగలదని శ్రీ నందా తెలిపారు.

## ఆగ్రాలో 91 మంది వ్యాపారస్తుల అరెస్టు

ఆగ్రా, మార్చి 28

అవసర వస్తువుల ధర పట్టికలను దుకాణాలలో పెట్టి ఉంచక అధిక లాభాల ఆర్జించుచున్నందుకు నిన్న ఆగ్రాలో 91 మంది దుకాణదారులు భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేయబడినారు.

ఫిరోజాబాద్‌లో మరో 15 మంది వ్యాపారస్తులు ఈ కారణంపైనే నిర్బంధింపబడినారు.

## బ్యాంక్ ఆఫ్ చైనా ఆస్తిపాస్తులు

న్యూఢిల్లీ, మార్చి 28

బ్యాంక్ ఆఫ్ చైనా రద్దునాటికి దాని లెక్కఅవరోహించగా దానిఉన్న ఆస్తిపాస్తులు రు. 1.57 కోట్లవైతే అది చెల్లించవలసిన పద్దులు రు. 1.68 కోట్ల వరకు ఉన్నాయని నేడు లోకసభలో ఆర్థిక మంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

## భారతదేశంలోని పూర్వ ఫ్రెంచి స్థావరాలు

ప్యారిస్, మార్చి 28

భారత దేశంలోని పూర్వ ఫ్రెంచి స్థావరాల ప్రజల ప్రతిపత్తి ని గూర్చి యీనెల 16 వ తేదీన ఢిల్లీలో సంతకాలు జరిగిన ఫ్రాన్సు ఇండియాపత్రం నిన్న విడుదల చేయబడింది.

1956 మే 28 వ తేదీన ఉభయ దేశాల ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందానికి ఇది అనుబంధం.

## నాగ్లు యేండ్ల బాలిక సజీవ దహనం

### సూరత్, మార్చి 25

ఉగాండియా తాలూకాలోని ములాండ్ గ్రామములో అగ్నిప్రమాదము జరిగి బాల్గువేండ్ల ఆదివాసి బాలిక సజీవముగా కాలిపోయింది- ఐదు గుడిసెలు, ఒక ఇల్లు గూడ పరశురామ ప్రీతి అయినవి.

## భారత ఉప రాష్ట్రపతి

### ఖార్తూమ్, మార్చి 28

ఈ

## ఆంధ్రప్రదేశ్ పాఠ్యగ్రంథ ముద్రణాలయం
## హైద్రాబాద్
(ప్రభుత్వ నిర్వహణలో)

అంట నగరములలోని వివిధ స్టేషనులవద్ద పుస్తకముల ప్యాకెట్ల బుకింగ్ మరియు 1968-64 సంవత్సరములో ప్రస్తుతం స్టేషనుల నుండి వాగితము మిమవరి అన్‌లోడింగ్, రవాణాలకు సూపరింటెండెంట్ ఆంధ్రప్రదేశ్ టెక్స్‌ట్ బుక్ ప్రెస్, మింట్ కాంపౌండ్ హైద్రాబాద్-22 చే సీలుచేయబడిన తక్కువ కొటేషనులు కోరబడుచున్నవి. పూర్తి వివరములు రిక్వెజేషన్ పై సూపరింటెండెంట్ నుండి పొందవచ్చును.

కొటేషనులు 10-4-69 సా॥ 4-0 గం. లోపు యీ కార్యాలయమునకు అందునట్లు పంపవలెను.

(సం) ఎన్. నారాయణరావు
సూపరింటెండెంట్


## టెండర్ నోటీసు నెం. 25

దిగువ నుదాహరించిన పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. డబ్ల్యు. డి. పి. పి. డబ్ల్యు. డి. రైల్వేలు, ఎమ్. ఇ. ఎస్. మరియు ప్రత్యేక కంపెనీలలో రిజిస్టరయివున్న (1)తరగతి కంట్రాక్టర్లనుండి ప్రొహిబిటెడ్ ప్రొటెక్టు ఇంజనీర్ సింథెటిక్ డ్రగ్స్ ప్రొటెక్టు హైద్రాబాద్ (ఆం. ప్ర.) వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| పనుల సంఖ్య | పని పేరు | కంట్రాక్టు జమానత్ | డిపాజిట్ చేయవలసిన మొత్తం | సేల్స్ టాక్స్‌తోసహా నగదు రేట్ల మనీయార్డర్ టెండర్ ఫారం కొరకు చెల్లించవలసిన రుసుము | కాంట్రాక్టు అగ్రీమెంట్ జరిపేటప్పుడు చెల్లించవలసిన స్టాంపు | పని పూర్తి చేయవలసిన గడువు |
|---|---|---|---|---|---|---|
| 1. | హైద్రాబాద్ కూకట్‌పల్లి వద్ద సింథెటిక్ డ్రగ్స్ ప్రొటెక్టు ఫ్యాక్టరీ ప్రదేశంలో క్యాంటీన్ బ్లాక్ నిర్మాణం. | రు. 1,59,400/- | రు. 3,985/- | రు. 10-30 | రు. పై. 8 | నెలలు |
| 2. | ఫ్యాక్టరీ ప్రాంతములో వాటర్ కాండ్ మెటాడమ్ రోడ్, స్టారమ్ వాటర్ డ్రెయిన్లనిర్మాణము. | 1,40,000/- | 3,500/- | 5-10 | 4 | నెలలు |

(1) టెండర్లు 22-4-1969 సా॥ 3-30 గం. వరకు తీసుకోబడును.

(2) టెండర్లు 22-4-69 సా॥ 4-0 గం॥ దిగువ సంతకం చేసిన వారిచే తెరువబడును.

(3) అంశముల షెడ్యూలులో టెండర్ ఫారములు మరియు స్పెసిఫికేషనులు 1-4-1969 నుండి 11-4-1969 వరకు ఆఫీసు పని రోజులలో ఉ॥ 10-0 నుండి సా॥ 3-30 గం॥వరకు అమ్మబడును. టెండర్ డాక్యుమెంట్లు ఇరిదు వాపసు యివ్వబడదు.

(4) ఇక్‌కంటాక్ట్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపగలిగిన కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండరు పంపుటకు అర్హులు.

(5) ఎమ్. డి. ఎస్. ఎస్. / మద్రాస్ హైవేస్ మాన్యుయల్ ప్రకారం పని నిర్వహించవలెను.

(6) గెలుపొందిన టెండరుదారు పని పొందిన (7) రోజులలోపు ప్రొటెక్టు అధికారులచే నిర్ణయించబడిన ప్రకారం అగ్రిమెంటు బాండు వ్రాసి యివ్వవలెను.

(7) కోరబడిన డిపాజిట్ పైకము "ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్‌నందు చెల్లించవలెను. పై వారిపేర డ్రాఫ్టుల ద్వారా కూడా డబ్బు చెల్లించవచ్చును. అయితే చెక్కులు చెల్లవు.

(8) కోరెయెడల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ కాపీని పంపవలెను.

(9) ఐయిటి ప్రదేశములలోని కంట్రాక్టర్లు టెండర్ డాక్యుమెంట్లు కోరెయెడల సరైన సమయములో అందజేయవలెను. పోస్టల్ రవాణాలో ఆయ్యే ఆలస్యములకు యీ సంస్థ బాధ్యత వహించదు.

(10) కంట్రాక్టర్లు రెండు పనులకు లేక ప్రతి దానికి విడిగా టెండర్లు వేయవచ్చును.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్

తేది 16-3-1969
గాంధీభవన్
హైద్రాబాద్-(ఆం.ప్ర.)

(టి. వీర్‌బాధ్‌రాయ్)
ప్రొటెక్టు ఇంజనీర్



## హైద్రాబాద్-ఎ

శుక్రవారం మార్చి 29

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 కా-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-30 గాంధీమార్గము, 7-30 వరూర్ మందరం అయ్యర్ ఎం.ఎస్.గోపాలకృష్ణన్ వయొలిన్ యుగళం, 7-45 తెలుగు ఎస్. రావు: ఖయాల్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు 9-00 వ్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే), 1-00 రేడియోకళాశాల (విజయవాడనుండి రిలే), 1-30 సితార్ వదన్, నిలయ విద్యాంసుడు, 1-40 హిం-వా, 1.50 తె-వా 2.00 హైద్రాబాద్ వివరి, 2-10 ఉ-వా, 2-30 హైద్రాబాద్ వివరి, 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 మరాఠీ ప్రోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీ పథ్ (హిందీ). 7-30 హైద్రాబాద్ వివరి, 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాసు నుండి రిలే). 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడనుండి రిలే), 9-45 నాటిక (ఉర్దూ) ఎస్. కేశవస్వామి "విరీక్షణ" తెలుగు నాటిక బాధారముగా, 10-15 శాస్త్రీయ సంగీత్, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

## హైద్రాబాదు-బి

39.42 మీ (8255 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వరి, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వరి, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వరి, 2-00 వాతావరణసూచన ఎస్. రామకృష్ణ అయ్యర్, 2-30 ప్రసార సమాప్తి.

67.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వరి, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకం, 7-45 హైద్రాబాద్ ఎ వరి, 9-15 (ఢిల్లీ నుండి రిలే), 9-30 హైద్రాబాదు ఎ వరి, 9-45 అన్నమాచార్యోత్సవం (విజయవాడ నుండి రిలే), 10-30 హైద్రాబాద్ ఎ వరి, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

## విజయవాడ

(357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: హైద్రాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా. 7-15 వేద విశేషం, 7-30 గాంధీ మార్గం, 7-30 డి.పళనిపి ప్రణమాన్య

## సహకారోద్యమ సమీక్ష
### పార్లమెంటు సభ్యుల సలహా సంఘంచే

న్యూఢిల్లీ, మార్చి 28

సమాజ వికాసము, సహకార మంత్రిత్వశాఖ శాఖాలు సహకార డిపార్టుమెంటుకు చెందినట్టి పార్లమెంటు సభ్యుల సలహాసంఘ సమావేశము లో ఇటీవల ఉపన్యసిస్తూ కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ మంత్రి శ్రీ ఎస్.కె. డే దేశంలో సహకారోద్యమాన్ని అభివృద్ధి పథచటానికి అన్నివిధాల కృషి చేయాలని ఉద్బోధించారు. సహకార రంగంలో వాతావరణము అంత ఆహ్లాదకరంగా లేదని సామాన్య ప్రజలలో ఈసహకారోద్యమము బాగా వ్యాప్తిలోకి రావటానికి ఇంకా ఎంతో కృషి జరగవలసి ఉన్నదని ఆయన అన్నారు.

సహకారోద్యమము అర్థికాభివృద్ధికి దోహదము చేస్తుందనీ ప్రజలకు దీని వలన లాభము సమకూరాలంటే ఇది దేశ ఆర్థిక కార్యకలాపాల శాఖలు అన్ని రంగాలలోను వ్యాప్తి చెందవలసి ఉన్నదనీ ఆయన చెప్పారు. సహకారోద్యమములో ప్రజలకు ఉత్సాహము పెరగాలని, పరిగా శిక్షణ పొందినవారు సహకార సంఘాలను ప్రజలకు లాభసాటిగా ఉండేట్లు నడపటానికి గాను ప్రజలకు గ్రామము, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో శిక్షణ ఇవ్వాలనీ గూడా ఆయన చెప్పారు. దేశ మంతటా సహకార సేద్యాన్ని సక్రమముగా నడ్పుటు చేసినట్లయితే వ్యవసాయోత్పత్తి అధికము కాగలదని గూడా ఆయన చెప్పారు.

## అసెంబ్లీ దాపులలో సర్దార్ పటేల్ శిలా విగ్రహం
### ప్రధాని శ్రీ నెహ్రూ ఆవిష్కరించే సూచన

హైద్రాబాద్, మార్చి 28

నగర మునిసిపల్ కార్పొరేషన్ రాష్ట్ర అసెంబ్లీముందు రోడ్డుకూడలిలో యేర్పాటు చేయదలచిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ నిలువెత్తు విగ్రహానికి ప్రధాని శ్రీ నెహ్రూ పారంభోత్సవము చేస్తారని తెలుస్తున్నది. ఆయన ఇక్కడకు వచ్చిన సమయములో ఈ కార్యక్రమము నిర్వహించబడగలదని భావించబడుచున్నది. సర్దార్ పటేల్ విగ్రహం అమర్చుటకు నిర్దేశించబడ్డ దిమ్మె నిర్మాణము పూర్తి అయినది.

ఈవిగ్రహ విష్కరణ సందర్భంలో తన తరపున ప్రధాని శ్రీ నెహ్రూను కోరవలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని నగర కార్పొరేషన్ అభ్యర్థించింది. (ఎ-ఎస్-ఎస్)

హం-రంజని (రామదేవాచార్య) శ్లోకం-రాగమాలిక: 6-00 అం-వా, 6-15 దేశభక్తి గీతాలు (హైద్రాబాదు నుండి రిలే), 6-30 హైద్రాబాదు వరి, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 రేడియోకళాశాల: విశ్వవిద్యాలయాలకు, 1-30 భారతదేశం: రైతాంగం రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థులకార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 సంగీతకచేరి (మద్రాసు నుండి రిలే). 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం-వా, 9-15 (ఢిల్లీనుండి రిలే), 9-30 జగన్నాథ నాటిక, 9-45 తిరుపతిలో జరిగే అన్నమాచార్య ఉత్సవ సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## జాతీయ సైనిక విద్యార్థి దళ డైరెక్టర్ల సమావేశం
### రక్షణ మంత్రి ఉపన్యాసం

న్యూఢిల్లీ, మార్చి 28

జాతీయ సైనిక విద్యార్థి దళం సాయుధ బలాల అవసరాలను తీర్చుటకు గాక దేశంలోని యువకులలో దేశభక్తి, న్యాయబుద్ధి, సచ్ఛీలాన్ని పెంపొందించుటలో దీనికి చురుచి ప్రాముఖ్య ముందని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, ఢిల్లీలో విజ్ఞాన భవనంలో మూడు రోజులు జరిగిన జాతీయ సైనిక విద్యార్థి దళ డైరెక్టర్ల 28వ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. జాతీయ సైనిక విద్యార్థి దళ డైరక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్ర సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

క్రిందటి కొన్ని సంవత్సరాలలోను ఈ దళం సాధించిన ప్రగతికి రక్షణమంత్రి సంతృప్తిని వెలిబుచ్చారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఈ దళం నిర్వహించ గల ప్రత్యేక పాత్రను గురించి ఆయన వివరించారు. కళాశాలలో తప్పని సరిగా సైనిక శిక్షణ యివ్వాలన్న పథకాన్ని అంతర్-విశ్వవిద్యాలయ బోర్డు సమ్మతించినందుకు ప్రశంసిస్తూ, ఈ జాతీయ సైనిక విద్యార్థి దళపరి ఈ పథకాన్ని విజయవంతంగా అమలు పరచవలసి వున్నదని ఆయన చెప్పారు. ఈ దళంలో సరియైన అధికారులకు శిక్షణ యివ్వబడుతుంది కాబట్టి యిది భారత సేనా అవసరాలను తీర్చగలుగుతుందని శ్రీ చవాన్ అన్నారు.

జాతీయ రక్షణ నిధికి జాతీయ సైనిక విద్యార్థి దళం యొక్క మరి కొంత విరాళము రూ 60,000కు చెక్కు రక్షణ మంత్రికి బహూకరించబడింది.

## పంచదార ఉత్పత్తి పెంపుదలకుచర్యలు

న్యూఢిల్లీ, మార్చి 28

1968-69 వ సంవత్సరం చెరుకు పంటకాలంలో 82 లేదా 83 లక్షల టన్నులు పరిచదారను ఉత్పత్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం తలుస్తున్నది. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆ మంత్రిత్వశాఖ శాఖాలు పార్లమెంటు సభ్యుల సలహా సంఘ సమావేశంలో ఈ విషయం చెప్పారు.

ఈ ఆదర్శ సాధనకుగాను వ్యవసాయదారులకు మిల్లులకు తగు ప్రోత్సాహం సమకూర్చబడగలదని గూడా మంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

పంచదార చెరుకు తీవ్రతరాభివృద్ధికిగాను అమలు పరచబడుతున్న పథకాలను గురించి ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఎ.ఎం. థామస్ వివరించారు.

పొగాకు, పత్తి విషయం గూడా ఈ సమావేశంలో చర్చించబడింది. క్రిందటి ఐదేండ్లలోను పొగాకుఉత్పత్తి 43 శాతం పెరిగిందని ఈ సంఘానికి తెలుప బడింది.

వరదలకు లోనయ్యే ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తిని గూర్చి జరిగిన చర్చలో, ఆ ప్రాంతాలలో వేర్వేరు రకాలైన ధాన్యం, యితర పంటలు వినియోగించి, తగు పంట పద్ధతులు రూపొందింప బడగలవని డా॥ రామ్‌సుభాగ్ సింగ్ చెప్పారు.

## రాష్ట్రములో జిల్లాల పునర్విభజన
### కొత్తగా 2, 3 జిల్లాలు అవతరించే సూచన

హైద్రాబాద్, మార్చి 28

రాష్ట్రములో ఇప్పుడున్న (20) జిల్లాలలోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలను విడదీసి వాటితో మరో రెండు గాని లేక మూడుగాని కొత్త జిల్లాలను యేర్పాటుచేసే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వము పరిశీలిస్తున్నది. జిల్లాల స్థాయిలో సాగే పరిపాలనా వ్యవహారాలు సక్రమముగాను సమర్థవంతముగాను జరిగేందుకు జనాభా ప్రాతిపదికపై అమలు జరుగనున్న అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమం దృష్ట్యా రాష్ట్రములోని అసెంబ్లీ పార్లమెంటునియోజకవర్గాల సంఖ్య తగ్గేందుకు అవకాశము లేకుండా చేయుటకై యీప్రతిపాదనను రూపొందించబడినది.

హైద్రాబాదు, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలను విడదీసి వాటితో ఒక కొత్త జిల్లా యేర్పాటు చేయబడగలదని తెలుస్తున్నది. నల్లూరు, గుంటూరు, నాగార్జున సాగర్ ప్రాంతాలలోని కొన్ని ప్రదేశాలను విడగొట్టి వాటి నన్నింటిని కలిపి ఒక ప్రత్యేకజిల్లాగా రూపొందించే సూచనలున్నవి. దేశములో యేర్పడ్డ అశాంతర పరిస్థితులు తొలగిన తరువాత కొత్త జిల్లాలు యేర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన కార్యరూపము దాల్చగలదని భావించబడుతున్నది.

## లేఖావళి

### హెచ్.ఎస్.సి. ఐచ్ఛిక గణితం పరీక్షా పత్రం

అయ్యా!

ఈ సంవత్సరము ఇవ్వబడిన హెచ్.ఎస్.సి. పరీక్షా పత్రములో ఐచ్ఛిక గణితము మిక్కిలి కఠినముగా ఇవ్వబడినది. ఇదివరకు 3,4 సంవత్సరముల పత్రములలోని విపద్ధతి అంతయు పూర్తిగా మార్చివేయబడినది. ఒకే ప్రశ్నయందు ఎ బి సి. మూడు భాగములకు జవాబులు యివ్వవలసి యున్నది. ఇదివరకెన్నడులేని విపరీత విధముగా విద్యార్థులకు విశేష అసౌకర్యముగా ఉండి ఎక్కువ నిరుత్సాహమును కొల్పుచున్నది. మొదటి శ్రేణి లభించవలసిన విద్యార్థులు మూడవ శ్రేణిలోనైనను ఉత్తీర్ణులగుదురో లేదో సందేహాస్పదముగా యున్నది.

పత్రమునందలి విషయములు:-

1. ఇదివరలో పత్రములయందు కనీ సిద్ధాంతములనిచ్చి రెంటికి జవాబులు వ్రాయవలసినదిగా కోరుచున్నది. కాని ఈ సంవత్సరము 4 సిద్ధాంతములు మాత్రమే యిచ్చుట జరిగినది

2. ఈ గడియారమునందు మొదటి లెక్కయందు మొదటిబిట్టు (ఎ)లో 15 లెక్కలు (+ + 5) కారణరాశిగా ఇవ్వబడినది. ఆ లెక్క తప్పు ఇందువల్ల మొట్ట మొదటిది విద్యార్థులు తికమకగా పాడుచేసుకొనిరి. ఇది మానసికమైన పెద్దదెబ్బ.

3, రెండవలెక్క హెచ్-ఎస్-సి-విద్యార్థులకు అతీతమైనది. వి.యు.సి. విద్యార్థుల ప్రమాణమునకు తగినది.

4. వాల్గవ లెక్కయందు ఎ-బి-సి. భాగములు ఇచ్చి విద్యార్థులకాలమును హరించునట్లు చేయబడినది- 4వ లెక్కయందు సి- భాగము విద్యార్థుల ప్రమాణమునకు మించియున్నది-

5. ట్రిగ్‌నామెట్రి పదకొండవ(11) లెక్క (ఎ) బిట్టుయందు లెక్కయు తప్పే- ఈ విధముగా (ఎ) ప్రమాణము మించి (బి) కాలము చాలకుండ (సి) పరీక్షా విధానము మార్చి (డి) కొన్ని లెక్కలు తప్పుగాఇచ్చి, అన్ని విధముల నష్టమును, కష్టమును గూర్చినది-

6. కావున అసలే అంతంతమాత్రపు పరపెంటే జీవి మూలమైన హెచ్-ఎస్-సి- పరీక్షా శాతము ఈ ఏడాది మోకముగా యుండగలదు- ప్రభుత్వము వారు ఐచ్ఛిక గణిత పేపరుపట్ల వ్యాయము చేయూర్చవలసినదిగా ప్రార్థన-

ఇట్లు
వి. కృష్ణారెడ్డి
మునగాల
27-3-69-

### గోషామహల్ బారాదరి ప్రాంతంలో శ్రీరామ నవమి ఉత్సవాలు

హైద్రాబాద్, మార్చి 28

గోషా మహల్‌లోని ప్రభుత్వ ఇన్స్యూరెన్సు ఆస్పత్రికి ముందు కొన్ని గజాల దూరములో శ్రీరామ నవమి ఉత్సవ కమిటీవారిచే ప్రభవముగా ఏప్రిల్ 2వ తేదీనుంచి 4వ తేదీవరకు శ్రీరామనవమి ఉత్సవాలు చేయ సంకల్పించారు.

ఈ పండర్భములో సీతారాముల కల్యాణము, హరికథ, భరత నాట్య ప్రదర్శనము, భజనలు, పాటకచేరీ, ఫిలిము ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి.

### శ్రీ సంజీవయ్య ఢిల్లీ ప్రయాణం

హైద్రాబాద్, మార్చి 28

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీదామోదరం సంజీవయ్య నిన్న విమానంలో ఢిల్లీ వెళ్లారు. నగరంలో ఉన్న మూడు దివాళ్లో ఆయన సంస్థాగత వ్యవహారాలను గురించి కాంగ్రెసు వారితో చర్చించారు. శాసన సభ్యుడుగా శాసన సభా సమావేశాలకు హాజరైనారు.

### మహారాష్ట్రలో శ్రమదానవారం

బొంబాయి, మార్చి 28

ఏప్రిల్ 21 నుండి 27 వరకు మహారాష్ట్రలో జరిపే శ్రమదానవారంలో రు. 80 లక్షల విలువగల వ్యవసాయపు పనులు చేపట్టబడుతవి.


20 వ వారం
ఈగల్ ఫిల్మ్స్
ప్రొఫెసర్
(ఈస్టమన్ కలర్)

రాయల్ - హైద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
—మహేశ్వరి విడుదల

గృహప్రవేశం
హిందీ
అత్యద్భుత సాహసోపేతమైన తుటుంబ గాథాచిత్రము
జెమినీ పిక్చర్స్
నిర్మాత: ఎస్. ఎస్. వాసన్
దర్శకత్వం: కిషోర్ సాహు
సంభాషణలు: పండిట్ ముఖరంశర్మ
పాటలు: షకీల్ సంగీతం: రవి
ప్యాలెస్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30
అడ్వాన్స్ బుకింగ్ ఉన్నత 2 తరగతులకు వరియు ఆటల సమయములలో సికింద్రాబాద్ అలంకారాటాకీసులో స్త్రీలకు ప్రత్యేక వసతి

నేటి నుండి: రీగల్- హైద్రాబాద్
జూపిటర్ పిక్చర్స్: వాల్మీకి (తెలుగు)
దర్శకత్వం: సి. ఎస్. రావు. సంగీతం: ఘంటసాల.
13 వ వారం!
రాహత్ మహల్ - హైద్రాబాద్.
ఆటలు: 2-30, 6-15, 9-30.
—యునైటెడ్ ఇండియా విడుదల.

22 వ వారము
జయంతి పిక్చర్స్ వారి:
శ్రీకృష్ణార్జున యుద్ధము (తెలుగు)
ప్రభాత్ - హైద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30
—విజయ విడుదల.

9 వ వారం
నవీన చిత్రాస్
సవతి కొడుకు
(తెలుగు)
దర్శకత్వం: వై. రంగారావు.
తా॥ ఎస్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, జానకి, గిరిజ, బాలకృష్ణ.
రాజేశ్వర్- సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30. గం.
—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

4 వ సంయుక్త వారం
ప్రసూనా పిక్చర్స్ వారి!
మమకారం
తా॥ సావిత్రి, శివాజీగణేశన్, ఎస్. వి. రంగారావు, వి. నాగయ్య, బాలయ్య, టి. ఆర్. రామచంద్రన్.
సాగర్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30
మరియు ప్రకాశ్- గుల్బర్గా గుల్జార్ హౌస్— బారంగాబాద్

6 వ వారం
ఓ. పి. రల్హన్స్:
* గెహరాదాగ్ *
తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, ఉషాకిరణ్, మదన్‌పురి, మన్‌మోహన్‌కృష్ణ, లలితాపవార్, సుందర్, టుంటున్, రాగిణి.
జమ్ ఖుద్- (పూర్తి ఎయిర్ కండిషన్డు). హైద్రాబాద్.
ఉ॥ 10-30 నుండి 12-30 మరియు ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.
ప్రకాశ్ మంగళ్‌హాట్ మనోహర్ సికింద్రాబాద్
రెండు థియేటర్లలోను స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.
ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.
అన్ని థియేటర్లలోను నేడు 3 ఆటలు; 3-30, 6-30, 9-30.
ఉచిత ప్రవేశములు లేవు.

త్వరలో విడుదల: రీగల్- బారంగాబాద్
—శ్రీ కాళాశి పిక్చర్స్ విడుదల.

విహా శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్
పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్
శిరోజములను మృదువుగాను, సొగసుగాను వుంచుతుంది



శిరోజములను మెరపైటివిగా తువ్వి ఎదమచేతితో పట్టుకోండి. ఏదమచేతిపైన కుడి చేతి వుంచి శిరోజములను పైకి నవరదీసి కుడివైపుకు సరిపెట్టి చుట్టగాచుట్టి చెదరకుండా పిన్ను గుచ్చవలెను మిగతా శిరోజములను సులిపెట్ట అ చుట్ట చుట్టూ కుడివైపును చుట్ట చివర్లను దుట్ట క్రిందకు దోపవలెను.

స్వస్తిక్ హెయిర్ స్టయిల్ 'రల్పన'

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

# నేడు ఉదయం 9-45 గం. గొప్ప విడుదల

## బసంత్ -(హైద్రాబాద్) & నటరాజ్ -(సికింద్రాబాద్)

నేడు, రేపు, ఆదివారం 4 ఆటలు: ఉ॥ 9-45, 2-00, 6-00, 9-45.

ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి.

మరియు రాజరాజేశ్వరి మోహన్ సుందర్

వరంగల్ నిజామాబాద్ ఖమ్మం

Edited printed and pblished by N. Nrothm Reddy M. A. for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad ( A. P)

# గ్రామీణ అంగబలం, వనరుల సమీకరణ

## సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ వార్షికనివేదికలో విశేషాలు

న్యూఢిల్లీ, మార్చి 28

రక్షణకృషికి తోడ్పడడానికీ, దీర్ఘకాలిక లక్ష్యమైన దేశ ఆర్థికాభివృద్ధిని సాధించడానికిగాను భారతదేశ గ్రామ ప్రాంతాలకు చెందిన అంగబలం, భౌతిక సంపద, వనరులను సమీకరించేందుకై గ్రామ వలంటీర్ దళం ఏర్పాటు చేయబడింది. దేశంలో వివిధ ప్రాంతాలలో గల సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ సహకార సంస్థలన్నింటినీ ఇలా వనరుల సమీకరణ నిమిత్తం వినియోగించడం జరుగుతోంది. ఈ అంశాలకు సమాజాభివృద్ధి సహకారవ్యవహారాల మంత్రిత్వశాఖ కాలూకు 1968-69వ సంవత్సరపు వార్షికనివేదికలో ప్రాధాన్యము కల్పించబడింది.

గ్రామ వలంటీర్ దళంలో ఆంధ్రప్రదేశ్‌లో 1.80 లక్షల మంది కేరళలో 1.88 లక్షల మంది; మద్రాసు రాష్ట్రములో 1.76 లక్షల మంది, ఉత్తరప్రదేశ్‌లో 1.97 లక్షల మంది సభ్యులుగా చేరారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు రాష్ట్రాలలో ఈపథకంలో చేరడానికి మహిళలు కూడా ఉత్సాహం కన్పరచారు. దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ శ్రామికరక్షణ బ్యాంకులు ప్రారంభించబడినాయి. ఈ బ్యాంకుల నుంచి అందిన విరాళాల సహాయముతో ముఖ్యముగా వ్యవసాయ పథకాలలో పని ప్రారంభించారు. బీహారులో పంటలో దెబ్బతిన్నాక్షామము ఒక పెద్ద ఉద్యమము కిందపరిణమించింది. వీటి తత్వకారణచే వర్షాకాలానికి ముందుగా పూర్తి చెయ్యాలని వారి సంకల్పము. మహారాష్ట్రలో 1968 జూన్ మాసం నాటికి నీటిపారుదలకొరకు 18000 క్రొత్త బావుల నిర్మాణం, 1400 పంపింగ్ సెట్ల ఏర్పాటు పూర్తి కాగలదని ఆశిస్తున్నారు. మైసూరు, ఉత్తరప్రదేశ్‌లలోకూడా పంటలో దెబ్బతీవ్రతకు, చిన్న తరహా ఇరిగేషన్ పనులకు ముందు ప్రాధాన్యము ఇచ్చారు.

### సమాజాభివృద్ధి

ఇప్పుడు దేశము అంతటా కూడా సమాజాభివృద్ధి కార్యక్రమము విస్తరింపచేయబడింది. మొత్తము 5,228 బ్లాకులలోనూ ఇప్పటికే కేటాయించబడిన 5,149 బ్లాకుల మూలముగా గ్రామీణ జనాభాలో కాదావు 99 శాతము ప్రజలకు సౌకర్యము కలుగచేయబడింది.

జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా ఆయా బ్లాకులకు కేటాయించిన నిధులను సాధ్యమైనంతమేరకు వ్యవసాయాభివృద్ధికై వినియోగించేందుకు శ్రద్ధ వహించబడుతోంది. 1962లో లేదా అటుతర్వాత ప్రారంభించబడిన 1వదశ బ్లాకులలోనూ ఆఫీసు ఖర్చులు, భవనాల నిర్మాణము మొదలైనవి తగ్గించి వ్యవసాయాభివృద్ధికై పూర్వకంటె ఒక లక్ష రూపాయలు ఎక్కువగా కేటాయించవలసి వచ్చింది. మామూలు మేలురకం పరికరాలకొరకు గోలుకు వస్తిడీ ఇవ్వడానికిగాను బ్లాకు బడ్జెటునుంచి ఏటా రూ.500ల మొత్తము కేటాయించడం జరిగింది, ఇప్పటివరకు వినియోగించని ఇరిగేషన్ సౌకర్యాలను గరిష్ఠమేరకు వినియోగములోకి వచ్చేలా చూడడానికిగాను పంట బోదెల మూలముగా ప్రయోజనముపొందే రైతులే ఒక నిర్ణీత కాలపరిమితిలోగా వాటిని నిర్మించి, నిర్వహించే బాధ్యత స్వీకరించేలా చెయ్యడానికి శాసనము చెయ్యవలసిందిగా కేంద్రరాష్ట్రప్రభుత్వాలమధ్యలోఉంది. వారు అల్లా చెయ్యని పక్షములో పంచాయతీలు వాటిని నిర్మించి అందుకై వచ్చు ఖర్చు వాటివల్ల ప్రయోజనము పొందే రైతుల వద్దనుంచి రాబట్టుకోవాలి. జాతీయ అభివృద్ధి పథకము 50 మిలియన్‌ల ఎకరాలలో మెట్ట వ్యవసాయము జరగాలని లక్ష్యము ఏర్పరచింది. దాదాపు ఒక వెయ్యి బ్లాకులలో (నూరు జిల్లాలలో) తిప్పి మెట్టసాగు కార్యక్రమం ప్రారంభించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదించడము జరిగింది. ముఖ్యముగా పరిహద్దు రాష్ట్రాలలో 500 బ్లాకులలోనూ, తోడ్పాటు ప్రాంతాలలో ఎంచుకొన్న ఒక వంద బ్లాకులలోనూ దేవల అధికోత్పత్తి కార్యక్రమము ప్రారంభించబడింది.

గ్రామ పరిశ్రమల రంగములో కూడా అభివృద్ధి సాధించబడింది. గత సంవత్సరములో సాధారణ సౌకర్యాల కేంద్రాలసంఖ్య 456 మాత్రమే అయితే ఇప్పుడు వాటి సంఖ్య 6వంతు కి పెరిగింది. అదేవిధముగా గ్రామాలకు చెందిన వృత్తి పనివారికి రక్షణ ఇచ్చే కేంద్రాలసంఖ్య 72నుంచి 105కు పెరిగింది. కమ్మరము, వడ్రంగము కొరకు సుమారు 10లక్షలు విలువ చేసే మేలు రకము పనిముట్లు ఈ సంవత్సరము వివిధ బ్లాకులలో పంపిణీ అయ్యాయి.

1968 నవంబరు ఆఖరుకు దేశములో 3276 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించబడినాయి. ప్రస్తుతము బ్లాకు ప్రాంతాలలో 8403 గ్రామీణ కుటుంబ నియంత్రణ చికిత్సాలయాలు పని చేస్తున్నాయి.

1961-62 సంవత్సరం ఆఖరుకు యువజనక్లబ్బులసంఖ్య 75668 (1960-61) నుంచి 845891కి పెరిగింది. 1962 డిసెంబరు ఆఖరుకు 4000 కు పైచిలుకుగా యువకార్మికులకు,వ్యవసాయకులకు శిక్షణ ఇవ్వబడింది. 1961 సెప్టెంబరు ఆఖరుకు మహిళా మండలులసంఖ్య 88,819 మాత్రమే కాగా 1962 సెప్టెంబరు ఆఖరుకు వీటి సంఖ్య 49,518 కి పెరిగింది. ఇదే సమయములో బడ్జాడీలసంఖ్య 13,649నుంచి 19,671 కి పెరిగింది.

### పంచాయతీ రాజ్

ఇప్పటికి 12 రాష్ట్రాలలో పంచాయతీ రాజ్ వ్యవహారాల చట్టము చేయబడింది. ఈ సమీక్షా సంవత్సరములో కేంద్ర పాలిత ప్రాంతాలైన గోవా, దామన్, డయ్యాలలో కూడా పంచాయతీ రెగ్యులేషను జారీ అయ్యారిది.

అన్ని రాష్ట్రాలలోనూ పంచాయతీరాజ్ సంస్థలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచే బాధ్యత వప్పగించడము జరిగింది. తమ లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికలో కేటాయించిన సొమ్ము కాక తాము సొంతముగా వనరులను సమకూర్చుకోవలసి వచ్చింది.

పంచాయతీరాజ్ సంస్థలకు కేటాయించవలసిన వనరుల పరిశీలన నిమిత్తము పరిశీలకుల బృందము ఒకటి నియమించబడింది. ఈబృందము 1968 జూలైనాటికి తమ నివేదికకు తుదిరూపము ఇవ్వగలదని ఆశించబడుతోంది. ఇదేవిధముగా వీటికి సంబంధించిన ఇతర వివిధ అంశాలను పరిశీలించేందుకు గ్రామ పథకవ్యవహారాల పరిశీలన బృందము మరొకటి నియమించబడింది.

న్యాయ పంచాయతీలపై నియమితమైన పరిశీలకుల బృందము 1968 ఏప్రిల్‌లో తమ నివేదికను అందజేసింది. వారు అందులో న్యాయ పంచాయతీల ఏర్పాటు దేశములో బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు పీటిలో ప్రాతినిధ్యము పళ్ళుల అర్హతలు, శాంతి శిక్షణవంటి వివిధ విషయాలకు సంబంధించి అనేక సిఫార్సులు చేశారు. ఈసిఫార్సులను అమలు పరిచే బాధ్యత సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖకు వప్పగించబడింది. ఈ సిఫార్సులను అమలు పరచవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైంది. గుజరాతు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హిమాచల ప్రదేశ్, ఢిల్లీలలో ఈ సిఫార్సులలో చాలా వాటిని తమతమ న్యాయ పంచాయతీ చట్టాలలో చేర్చడం జరిగింది, వీటిలో అధికభాగము మైసూరు ఆమోదించి, ఈ పద్ధతిలో ఒక బిల్లు రూపొందిస్తున్నది. మిగతా రాష్ట్రాలు ఈ నివేదికను పరిశీలిస్తున్నాయి.

---

## ఫతేదర్వాజా యువజనసమితి నూతన కార్యవర్గం

హైదరాబాదు, మార్చి 28

ఫతేదర్వాజా యువజన సమితి యొక్క ఈ సంవత్సర (1968-69) వార్షిక ఎన్నికలలో యీ క్రిందివారు కార్యవర్గానికి యెన్నికైనారు- శ్రీ యస్.ఓంప్రకాశ్ (అధ్యక్షుడు), శ్రీ అజాజుల్లాబేగ్ (ఉపాధ్యక్షుడు), శ్రీ కే.వి.రామారావు, (కార్యదర్శి), శ్రీ జి.అంజయ్య (సహాయ కార్యదర్శి), శ్రీ ఆర్.యాదయ్య (కోశాధికారి). సభ్యులు శ్రీయుతులు వి.ఎస్. దీపక్, యస్. శంకరయ్య, ఎ.ఆర్. సత్యనారాయణ, వి.కె.పి.ఎస్ రావు, అబ్దుల్ ఖదీర్ హుసేని, శేఖర్ భాద్దీక్, అబ్దుల్ జానీ, మహమ్మద్ ఇబ్రాహీం.


దివాన్ దేవిడివద్ద 31-3-68

ఆదివారం ఉ॥ 10-0 గం.

వేలం

పెద్ద మొత్తంలోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, జాములు, తలుపులు, కిటికీలు, బందలాది కరుగే టెడ్ టాంక్ షీట్లు, ఇనుప కములు, గర్డర్లు, నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, శాంకరీ, డ్యూరలు, అలంకరణ వస్తువులు పైకట్టు రిటైరయిన ఆఫీసర్ల గృహములలో గల ఇతర అలంకరణ వస్తువులు.

మార్చి 30 తేది తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్

ఫోను: 44111


## జోర్డాన్‌లో మంత్రిమండలి రాజీనామా

అమ్మన్, మార్చి 28

పొరుగు అరబ్ దేశాలలో వచ్చిన మార్పులదృష్ట్యా వచ్చి ఎత్ టాల్ నాయకత్వంలోగల జోర్డాన్ మంత్రివర్గం రాజీనామా ఇచ్చింది.

తూర్పు మంత్రివర్గం 14నెలల క్రితం స్థాపించబడినది. జోర్డాన్ రాజు హుసేన్ వచ్చి మంత్రివర్గం రాజీనామాను అంగీకరించాడు. మాజీప్రధాని సమీర్ ఎల్ రిఫాయి మరొక్కప్రభుత్వాన్ని ఏర్పరచవలసిందిగా కోరాడు.


## గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కన్స్యూమర్స్ కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్

8-6-729 ప్రేమ్‌నివాస్, హిమాయత్‌నగర్, హైదరాబాద్- (ఆం. ప్ర.)

దిగువ పదవులకు దరఖాస్తులు కోరబడుతున్నవి:-

(1) అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్: ఒక పదవి: గ్రేడు: 150-5-250. విద్యాయోగ్యతలు: అకౌంట్స్‌లో యోగ్యత గలిగిన గ్రాడ్యుయేట్ (బి.కామ్‌కు ప్రాధాన్యము) బిజినెస్ మేనేజమెంటు కన్స్యూమర్ స్టోర్స్‌ల పనిలో అనుభవ పూర్వకమైన విజ్ఞానము కలిగిన వారికి ప్రాధాన్యము గలదు. అభ్యర్థులు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ లేక హిందీ భాషలలో మాట్లాడగలిగి యుండవలెను. అభ్యర్థి రు. 1,000/- నగదు సెక్యూరిటీ చెల్లించి పూర్వము ఉద్యోగము చేసియున్న యెడల అధికారుల నుండి లేక బాధ్యతగల ఇద్దరు వ్యక్తులనుండి నడవడి, ప్రవర్తన యొక్క సర్టిఫికెట్ యివ్వవలెను.

(2) అకౌంటెంట్: ఒక పదవి: గ్రేడు: 150-5-250. విద్యాయోగ్యతలు: కామర్స్‌లో గ్రాడ్యుయేట్ లేక అకౌంట్స్‌లో డిప్లొమా కలిగి యుండవలెను. అభ్యర్థి కన్స్యూమర్స్ స్టోర్స్ అకౌంట్ల నిర్వహణానుభవము విజ్ఞానము కలిగి యుండవలెను. అభ్యర్థులు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ లేక హిందీ భాషలు మాట్లాడ గలిగి యుండవలెను. అభ్యర్థి నగదు సెక్యూరిటీ రు. 1,000/- చెల్లించి మరియు పూర్వము ఉద్యోగము చేసిన యెడల అట్టి అధికార్లనుండి లేక బాధ్యతగల ఇద్దరు వ్యక్తులనుండి నడవడి ప్రవర్తన సర్టిఫికెట్ యివ్వవలెను.

నోటు:- 1, 2 అంశముల విషయములో అభ్యర్థి సంబంధించిన పనిలో పరిపూర్ణానుభవము కలిగినచో గ్రాడ్యుయేట్ యోగ్యత సడలింపబడును.

(3) స్టోర్ కీపర్స్: 3 పదవులు: గ్రేడు: 125-4-200. విద్యాయోగ్యతలు: 2 సంవత్సరములు స్టోర్ కీపింగ్, గోడౌన్ కీపింగ్‌లో అనుభవము గలిగి మెట్రిక్యులేషన్ లేక సమాన యోగ్యత గలిగి యుండవలెను. స్టోర్ కీపర్‌గా సర్వీసు కలిగియున్న అభ్యర్థికి ప్రాధాన్యము గలదు. అభ్యర్థులు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ లేక హిందీ భాషలలో మాట్లాడ కలిగి యుండవలెను. అభ్యర్థులు నగదు సెక్యూరిటీ రు. 500/- చెల్లించి మరియు రు. 1,500/- విలువగల స్థిరాస్తి (చిక్కులు లేనిది) సెక్యూరిటీగా చూపించవలెను.

(4) సేల్స్‌మన్: 21 పదవులు, గ్రేడు: 105-4-200. విద్యాయోగ్యతలు: 2 సంవత్సరములు సేల్స్‌మన్ పదవిలో మంచి అనుభవము గలిగిన మెట్రిక్యులేషన్ లేక సమాన యోగ్యత కలిగి యుండవలెను. కోపరేటివ్ స్టోర్స్ లేక ఇతర వ్యాపార సంస్థలలో ఆహార ధాన్యములు లేక వాడిక్య పరుకులకు సంబంధించిన వాటిలో పనిచేసియున్న అభ్యర్థులకు ప్రాధాన్యము గలదు.

అభ్యర్థులు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ లేక హిందీ భాషలలో మాట్లాడ గలిగి యుండవలెను. ఎన్నికయిన అభ్యర్థులు నగదు సెక్యూరిటీ రు. 500/- చెల్లించి మరియు రు. 1,500/- విలువగల స్థిరాస్తి (చిక్కులు లేనిది) సెక్యూరిటీగా చూపించవలెను.

నోటు:- డిపోలు వున్న ప్రాంతము లేక సమీపమున నివసించు అభ్యర్థులకు ప్రాధాన్యము గలదు.

(5) టైపిస్టో టైపిస్టు: ఒక పదవి: గ్రేడు రు. 105-4-200. విద్యాయోగ్యతలు: షార్ట్‌హ్యాండ్ డిప్లొమా (కనీస లోవర్ గ్రేడు) ఆఫీసు లేక వ్యాపార సంస్థలలో కనీసం 5 సం. సర్వీసు వున్న అభ్యర్థులకు ప్రాధాన్యము గలదు. ఉద్యోగముచేసిన యెడల పూర్వపు అధికారులనుండి లేక పేరుపొందిన ఇద్దరు వ్యక్తులనుండి సర్టిఫికెట్ పొంది పంపించవలెను.

నోటు:- ఈ పదవికి మహిళలు దరఖాస్తు చేయకూడదు.

దరఖాస్తులు రిజిస్టర్డు పోస్టుద్వారా బిజినెస్ మేనేజర్, గ్రేటర్ హైద్రాబాద్ సెంట్రల్ కన్స్యూమర్స్ కోపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ హైద్రాబాద్‌కు 2-4-1968 లోపున పంపించవలెను. అభ్యర్థులు పైన పేర్కొనబడిన అడ్రసుకు, దిగువ చూపించిన తేదీలలో తమ స్వంత ఖర్చుపై ఇంటర్వ్యూకు హాజరు కావలెను.

4-4-68 ఉ: 10-0 గం. అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్, అకౌంటెంట్ స్టోర్ కీపర్స్, టైపో టైపిస్టులు.

5-4-68 ఉ: 10-0 గం. సేల్స్‌మన్.

పైపదవులకు ఇంతకు ముందే దరఖాస్తులు పంపియున్న అభ్యర్థులు తిరిగి దరఖాస్తులు పంపవలసిన అవసరం లేదు.

బిజినెస్ మేనేజర్:

గ్రేటర్ హైద్రాబాద్, సెంట్రల్ కన్స్యూమర్స్ కోపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్; హైద్రాబాద్.



## ప్రకటన

మొత్తము బేపారస్తులకు తెలియచేయడం యేమనగా వ్యవసాయ వస్తులను అమ్మేవారు 1968 నుండి 1964 వరకు (ఏప్రిల్) 1-4-68 నుండి 30-4-68 ఒక నెల ముద్దతులో మార్కెటు లైసెన్సు పొందగలరు. తీసుకోనియెడల చట్టం ప్రకారంగా, (మే) 1-5-68 నుండి లేటుఫీజుతో లైసెన్సు తీసుకొనబడును.

మైర్మన్, మార్కెటుకమిటి, హైద్రాబాద్



## అమ్మకమునకు

(1) ఫ్యాక్టరీలకు, మిల్లులకు తగియున్నది. నిఫా స్వీట్స్ యెదుట ముషీరాబాద్‌లో 11000 చ. గజముల స్థలము.

(2) ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపమున అల్లిగూడలో అందముగా పెరిగినతోట 48 ఎకరముల వైశాల్యము. దానిలో 2 పక్కా భవనములు, పశువుల కొట్టము పర్వెంట్స్ క్వార్టర్స్, 8 బావులు అనేక రకముల ఫలవృక్షములు గలవు.

సంప్రదించండి:

టైగర్ సోప్ ఫ్యాక్టరీ

కాలికమాన్ - హైద్రాబాద్

ఫోన్లు: ఫ్యాక్టరీ: 42747

రెసిడెన్సీ: 42118

(A. A)



నేడు, రేపు, ఎల్లుండి

ఉ॥ 11-30 గం.

ప్రత్యేక ఆటలు:

## బావా మరదళ్ళు

(తెలుగు)

శ్రీ కృష్ణకుమారి, రమణమూర్తి, రేలంగి, సూర్యకాంతం, అంజలి, వి. ఎస్. ఆర్.

ప్రభాత్

(హైద్రాబాద్)

ప్రతిరోజు ఉ॥ 10-00 నుండి 1-00 గం. మరియు ఆటల సమయములో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్. (BAHAR)